# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :238 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: బుధవారం 27-11-2024 | పేజీలు:4 వెల: 2.00


## కేసులు ఎత్తివేసి బాధితులను వెంటనే విడుదల చేయాలి

హైదరాబాద్, లగచర్ల ఘటనలో అమాయకులను జైలులో పెట్టారని, కేసులు ఎత్తివేసి బాధితులను వెంటనే విడుదల చేయాలని ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం ఆయన సంగారెడ్డి జిల్లా కంది జైలులో లగచర్ల బాధితులను పరామర్శించారు. ఘటనకు సంబంధించి బాధితులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం బక్కి వెంకటయ్య మీడియాతో మాట్లాడారు. వికారాబాద్ జిల్లాలోని లగచర్ల ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డికి గ్రౌండ్ లెవల్ రిపోర్టు ఇస్తామని చెప్పారు. లగచర్ల, రొటిబండ తండాలో ఎస్సీ,ఎస్టీ కమిషన్ బృందం పర్యటించిందని, ఇప్పటికీ గ్రామస్తులు భయాందోళనలో ఉన్నారన్నారు. కలెక్టర్‌పై దాడి ఘటన దురదృష్టకరమని, కానీ అమాయకులను జైల్లో పెట్టడం బాధాకరమన్నారు. లగచర్ల ఘటనలో పోలీసులు కర్కశంగా వ్యవహరించారని, అర్ధరాత్రి ఇండ్లల్లోకి చొరబడి దాడులు చేసి అరెస్టులు చేయడం దుర్మార్గమన్నారు. బాధితులకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ అండగా ఉంటుందని, వారికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామన్నారు.

## రాష్ట్రంలో 92 శాతం సర్వే పూర్తి..



హైదరాబాద్,సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ, కుల గణన రాష్ట్రంలో ముమ్మరంగా కొనసాగుతోంది. ఈ సమగ్ర ఇంటింటి సర్వేలో మొత్తం 1,17,58,491 నివాసాలు గుర్తించగా, సోమవారం నాటికి 1,08,89,758 కుటుంబాల్లో సర్వే పూర్తి చేసి 92.6 శాతానికి చేరుకుంది. ఈ విషయాన్ని ప్రభుత్వం అధికారికంగా వెల్లడించింది.కాగా, రాష్ట్రంలో 13 జిల్లాల్లో 100 శాతం సర్వే పూర్తయింది.

సంగారెడ్డి 88.1శాతం, మెద్చల్ మల్కజిగిరి 82.3శాతం సర్వే పూర్తయినట్లు అధికారులు ధృవీకరించారు. మిగతా 17 జిల్లాల్లో 90 శాతానికి పైగా ఇంటింటి సర్వే పూర్తయింది.మొన్నటివరకూ వెనకబడి ఉన్న జీహెచ్ఎంసీ పరిధిలో కూడా సర్వే జోరందుకుంది. జిహెచ్ఎంసీ పరిధిలో 25,05,517 నివాసాలు సర్వే చేయాల్సి ఉండగా సోమవారం నాటికి 19,04,977 కుటుంబాల్లో సర్వే పూర్తిచేసి 76 శాతానికి చేరుకున్నారు.సర్వే పూర్తయిన జిల్లాల్లో డాటా నమోదు ప్రక్రియ కూడా ముమ్మరంగా కొనసాగుతోంది. ఇప్పటి వరకు 12,85,871 నివాసలకు సంబంధించి కంప్యూటరీకరణ పూర్తయింది. డేటా ఎంట్రీ ఆపరేటర్, ఎన్యుమరేటర్ కలిసి సర్వే వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలన్ని జిల్లా ఇన్‌చార్జ్ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. సర్వే పత్రాలను భద్రంగా ఉంచాలని ఉన్నతాధికారులు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

## కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు.. పాన్ 2.0కి గ్రీన్‌సిగ్నల్ !

న్యూఢిల్లీ,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన సోమవారం కేంద్ర కేబినెట్ సమావేశమైంది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు, పథకాలను ఆమోదించింది. ఇందులో వ్యవసాయం, ఆవిష్కరణలు, విద్య, ఇంధన వరులు, ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ తదితర రంగాలకు సంబంధించిన నిర్ణయాలున్నాయి. కేబినెట్ నిర్ణయాలను కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్ మీడియా సమావేశంలోవివరించారు.

– పాన్‌కార్డు ఆధునీకరణకు ఆమోదం తెలుపుతూ పాన్ 2.0కి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దీనిద్వారా క్యూఆర్ కోడ్ ఆధారిత సేవలను దీనికి జోడించనుంది. అలాగే విద్యార్థుల కోసం ప్రత్యేకంగా "వన్ నేషన్ వన్ సబ్‌స్క్రిప్షన్" స్కీమ్‌ను ప్రారంభించాలని నిర్ణయించింది. తద్వారా ప్రపంచంలోని ప్రముఖ వర్సిటీల జర్నల్స్, పరిశోధనా పత్రాలను మన విద్యార్థులకు అందుబాటులోకి వస్తాయి.

–స్వతంత్ర కేంద్ర ప్రాయోజిత పథకంగా "నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్"ను ప్రారంభించేందుకు కేంద్ర మంత్రివర్గంఆమోదం తెలిపింది. దీనికోసం మొత్తం రూ.2,481 కోట్ల ఆర్థిక వ్యయాన్ని హైలైట్ చేశారు. ఇందులో భారత ప్రభుత్వం రూ.1,584 కోట్లు, మిగిలిన రూ.897 కోట్లు రాష్ట్రాలు భరిస్తాయి. ఇక ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు AIM2.0కి క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇది రూ.2,750 కోట్ల బడ్జెట్‌తో మార్చి 31, 2028 వరకు



కొనసాగుతుంది.

– అరుణాచల్ ప్రదేశ్‌లోని షియోమి జిల్లాలో 240 మెగావాట్ల హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ పెట్టుబడి ప్రతిపాదనకు కూడా క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రూ.1,939 కోట్ల వ్యయంతో 50 నెలల కాల వ్యవధితో ఈ ప్రాజెక్ట్ ఈశాన్య ప్రాంతంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. కనెక్టివిటీని మెరుగుపరచడానికి, రూ.7,927 కోట్లతో మూడు మల్టిట్రాకింగ్ రైల్వే ప్రాజెక్టులను క్యాబినెట్ మంజూరు చేసింది.

## మహారాష్ట్ర సీఎం పదవికి ఏక్‌నాథ్ షిండే రాజీనామా

ముంబై: మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి శివసేన అధినేత ఏక్‌నాథ్ షిండే మంగళవారం రాజీనామా చేశారు. తదుపరి మహారాష్ట్ర సీఎం అభ్యర్థి ఎవరనే దానిపై అనిశ్చితి కొనసాగుతున్న వేళ.. షిండే రాజీనామా కీలకంగా మారింది. మరోవైపు నేటితో ప్రస్తుత శాసనసభ గడువు ముగియనుంది. ఆలోగా కొత్త ప్రభుత్వం ఏర్పాటవకపోతే రాష్ట్రపతి పాలన తప్పదన్న వాదనలు కూడా వినిపిస్తున్నాయి. కానీ వీటిని అసెంబ్లీ వర్గాలు తోసిపుచ్చాయి.శనివారం వెల్లడైన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ సారథ్యంలోని పాలక మహాయుతి కూటమి అఖండ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఎన్నికల ఫలితాల్లో బీజేపీ, శివసేన (శిండే), ఎన్సీపీ (అజిత్)ల ఎన్డీయే కూటమికి స్పష్టమైన మెజార్టీ లభించిన ప్పటికీ ముఖ్యమంత్రి ఎవరనే విషయంపై మాత్రం ఇంకా స్పష్టత రాలేదు. ఇదిలా ఉండగా మరోవైపు శాసన సభ ప్రాంగణంలో ప్రమాణస్వీకారా లకు ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ముఖ్యంగా బీజేపీకి చెందిన 10 మంది, శివసేన (శిండే), ఎన్సీపీ (అజిత్)కి చెందిన అయిదుగురు ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయనున్నారని సమాచారం. అయితే ముఖ్యమంత్రిగా ఎవరు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఎవరి నేతృత్వంలో రాష్ట్ర కేబినెట్ కొలువుదీరనుందనే అంశాలపై నేడు స్పష్టత లభించే అవకాశాలు కన్పిస్తున్నాయి.

ఫడ్నవీస్‌కే ఎక్కువ అవకాశం..

బుధవారం కొలువుదీరనున్న మహాయుతి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఎవరనే విషయంపై పలు రకాల ఊహాగానాలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా రాష్ట్రంలో బీజేపీ, మహాయుతి కూటమి అత్యధిక స్థానాలు సాధించడంలో కీలకపాత్ర పోషించిన, ముఖ్యమంత్రిగా అయిదేళ్ల అనుభవమున్న దేవేంద్ర ఫడ్నవీస్‌కే సీఎం పదవినివ్వాలని బీజేపీ నేతలు కోరుతుండగా మరోవైపు శివసేన (శిండే)



అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిండేనే మళ్లీ ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టాలని శివసేన నేతలు డిమాండ్ చేస్తున్నారు.ఏక్‌నాథ్ శిండే నేతృత్వంలో మహాయుతి కూటమి ఎన్నికల బరిలో దిగింది. సీఎంగా ఆయన చేసిన అభివృద్ధి, చూపిన ప్రభావం వల్లే ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో మహాయుతి కూటమి రికార్డు స్థాయి స్థానాలను కైవసం చేసుకుందని శివసేన నేతలు చెబుతున్నారు. కాగా సీఎం పదవిరేసుకు ఏక్‌నాథ్ శిండేపేరును పరిశీలించే పక్షంలో అజిత్ పవార్ పేరును కూడా పరిగణనలోనికి తీసుకోవాలని ఎన్సీపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కాబోయే ముఖ్యమంత్రి ఎవరనేది బీజేపీ అధిష్ఠానంతో దేవేంద్ర ఫడ్నవీస్, ఏక్‌నాథ్ శిండే, అజిత్ పవార్‌లు చర్చల అనంతరం స్పష్టం కానుందని చెప్పవచ్చు. కాగా ప్రస్తుత పరిస్థితులను పరిశీలించినట్టయితే దేవేంద్ర ఫడ్నవీస్‌కే సీఎం పదవి దక్కే అవకాశాలు మెండుగా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## జమిలి ఎన్నికలు.. మోదీకి, చంద్రబాబు షాక్




అమరావతి, దేశంలోని పెద్ద రాష్ట్రాలలో ఒకటైన మహారాష్ట్రలో బీజేపీ మహా విజయం సాధించింది. ముందు నుంచి జమిలీ మంత్రం పఠిస్తున్న బీజేపీ పెద్దలు మహా గెలుపుతో మహా గెలుపుతో జమిలి ఎన్నికల కసరత్తులో మరింత స్పీడ్ పెంచుతారా? జమిలికి వెళ్లి నాలుగో పర్యాయం అధికారంలోకి రావాలన్న బీజేపీ కల నెరవేరుతుందా? కేంద్రంలో వరుసగా మూడు ఓటముల తర్వాత కూడా బీజేపీ కూటమిని ఎదుర్కోలేకపోతున్న కాంగ్రెస్ పరిస్థితి ఏంటి?.. అసలు జమిలీ ఎన్నికలపై కూటమి పక్షాల్లో వ్యక్తమవుతున్న అభిప్రాయం ఏంటి?మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలతో బీజేపీ జోష్ మీద ఉంది. బీజేపీతో పాటుగా మిత్రపక్షాల నేతలు ఇప్పుడు జమిలికి మద్దతుగా వాయిస్ పెంచుతున్నారు. మహారాష్ట్ర, ఝార?ండ్ ఫలితాల తరువాత పార్లమెంట్ లో జమిలి ప్రక్రియను ప్రారంభించేందుకు నిర్ణయించుకుంది బీజేపీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం. హార్యానాలో బీజేపీ హ్యాట్రిక్ విజయం సాధించింది. అటు జమ్ము కాశ్మీర్ లోనూ గౌరవమైన సీట్లను సాధించింది.తాజాగా మహారాష్ట్రలోనూ బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి అద్భుత విజయం సాధించి, మూడో సారి ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమైంది. ఝార?ండ్‌లోనూ గౌరవప్రదమైన స్థానాలు కైవం సేసుకోగలిందింది. దాంతో.. ఇప్పుడు మరోసారి దేశ వ్యాప్తంగా జమిలి ఎన్నికల నిర్వహణ పైన చర్చ మొదలైంది. కేంద్రంలో తక్కువ మెజార్టీతో మూడో సారి అధికారంలోకి వచ్చిన ప్రధాని మోడీకి మహారాష్ట్ర ఫలితాలతో మిత్రపక్షాల నుంచి రాజకీయంగా ఒత్తిడి తగ్గుతుందన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

హర్యానా, జమ్ము కాశ్మీర్ మిత్రపక్షాల నుంచి బీజేపీకి కొంత రిలీఫ్ దక్కినట్లైంది. ఇప్పుడు మహారాష్ట్రలోనూ విజయం సాధించడంతో మోడీకి తిరిగి పూర్తి పట్టు సాధించే అవకాశం దక్కింది. ఆ క్రమంలో జమిలి విషయంలోనూ మోదీ మరింత వేగంగా ముందుకు వెళ్లే అవకాశం ఉందనే విశ్లేషణలు ఉన్నాయి. జమిలి వంటి చారిత్రాత్మక నిర్ణయం అమలుకు ముందు ఈ ఎన్నికలు బీజేపీకి బిగ్ బూస్టప్ ఇచ్చినట్లు కనిపిస్తుంది.మొత్తమ్మీద ఎప్పటి నుంచో చర్చ జరుగుతున్న జమిలి ఎన్నికలపై బీజేపీ ఇక ఒక నిర్ణయానికి వచ్చే అవకాశం ఉందంటారు రాజకీయ విశ్లేషకులు. మహా రిజల్స్ ఇచ్చిన జోష్ తో ఇక దేశ వ్యాప్తంగా ఒకే సారి ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్రం సిద్ధమవుతుందని జోరుగా ప్రచారం జరుగుతుంది. ఇప్పటికే దేశంలోని మెజార్టీ రాష్ట్రాల్లో బీజేపీ, ఆ పార్టీ కూటమికీ సంబంధించినే పార్టీలే అధికారంలో ఉన్నాయి. దీంతో జమిలి ఎన్నికలు నిర్వహించడానికి ఇదే సరైన సమయమని బీజేపీ భావిస్తుంది.అందులో భాగంగా వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో జమిలి ఎన్నికలకు సంబంధించిన కీలక బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టాలనుకుంటుంది. ఈ బిల్లుకు లోక్ సభ, రాజ్యసభలో ఎలాగో ఇబ్బంది లేదు. దీంతో జమిలీ ఎన్నికల బిల్లుకు ఎలాంటి ఆటంకాలు ఉండకపోవచ్చనేది విశ్లేషకుల అంచనా. ఆ తర్వాత ఇక జమిలి ఎన్నికలకు సంబందించి ఏర్పాట్లపై ఎన్నికల కమిషన్ దృష్టి పెట్టనుంది. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో కేంద్రం జమిలి ఎన్నికలకు వెళ్లడానికే సిద్ధపడుతున్నట్లు ఢిల్లీలో ప్రచారం జరగుతుంది.దేశంలో ఎప్పుడూ ఏదో చోట ఎన్నికలు జరగడం వల్ల దేశ అభివృద్ధికి తీవ్ర ఆటంకం కలుగుతుందనేది బీజేపీ ఉద్దేశం. దీంతో ఈ పరిస్థితులకు ఎలాగైనా చెక్ పెట్టాలని మోదీ, అమిత్ షా ఎప్పటి నుంచో అనుకుంటున్నారు.2027లోనే జమిలి ఎన్నికలు జరుగుతాయని గత కొంత కాలంగా ప్రచారంజరుగుతోంది. ఈ క్రమంలోనే దేశంలో జమిలి ఎన్నికలపై ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. దేశవ్యాప్తంగా జమిలి ఎన్నికలు వచ్చినప్పటికీ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి మాత్రం షెడ్యూల్ ప్రకారం 2029లోనే ఎన్నికలు జరుగుతాయని చంద్రబాబు స్పష్టం చేశారు . ఏపీలో ముందస్తు ఎన్నికలు ఉండవని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అంటుండటంతో.. జమిలీ ఎన్నికల సాధ్యాసాధ్యాలపై రకరకాల చర్చలు మొదలువుతున్నాయి.

## గజేంద్ర సింగ్ షెఖావత్‌తో ముగిసిన పవన్ కల్యాణ్ భేటీ..



న్యూఢిల్లీ,ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హస్తిన పర్యటనలో బిజీబిజీగా గడుపుతున్నారు.. సోమవారం ఢిల్లీ చేరుకున్న ఆయన.. తన పర్యటనలో భాగంగా కాసేపటి క్రితం కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్‌తో సమావేశం అయ్యారు..ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వెంట.. జనసేన ఎంపీలు వల్లభనేని బాలశౌరి, ఉదయ్ శ్రీనివాస్ కూడా ఉన్నారు.. ఇక, ఈ సమావేశం ముగిసిన తర్వాత మీడియాతో మాట్లాడిన పవన్ కల్యాణ్.. తనకు గజేంద్ర సింగ్ షెఖావత్ అంటే అపారమైన గౌరవం అన్నారు.. ఆయన కేంద్ర జలశక్తి మంత్రిగా పోలవరం ప్రాజెక్టుకు సహకరించారని గుర్తుచేశారు.. ఇక, ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలో 7 ప్రాజెక్టులపై ప్రతిపాదనలు అందించామని వెల్లడించారు.. ఆంధ్రప్రదేశ్ కు 975 కిలోమీటర్ల సుదీర్ఘ సముద్ర తీరం ఉంది.. గండికోట ఇండియన్ గ్రాండ్ కేనియన్ లా అభివృద్ధి చేయవచ్చు అన్నారు పవన్ కల్యాణ్.. మరోవైపు.. రాష్ట్రంలో పర్యాటక విశ్వవిద్యాలయం పెట్టాలని గజేంద్ర సింగ్ షెఖావత్‌ను కోరామని.. దీనికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్..ఇక, ఢిల్లీ పర్యటనలో ఫుల్ బిజీగా గడపనున్నారు పవన్ కల్యాణ్.. ఈ రోఉ మధ్యాహ్నం 1 గంటలకు కేంద్ర జలశక్తి మంత్రితో భేటీ కానున్నారు.. మధ్యాహ్నం 3:15 కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తో సమావేశం కానున్నారు.. ఏపీకి రావాల్సిన నిధులు.. పెండింగ్ అంశాలపై సమాలోచనలు చేయనున్నారు.. సాయంత్రం 4:30కి రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తో భేటీ అయ్యి.. రాష్ట్రానికి సంబంధించిన రైల్వే ప్రాజెక్టులపై చర్చించనున్నారు.. ఇక, సాయంత్రం 5:15 గంటలకు పంచాయితీ రాజ్ శాఖ మంత్రి లలన్ సింగ్ తో భేటీకానున్నారు పవన్ కల్యాణ్.. మరోవైపు.. పార్లమెంట్ లో రేపు ప్రధాని నరేంద్ర మోడీతో సమావేశం కాబోతున్నారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్..

## తెలంగాణ కాంగ్రెస్‌లో వర్గీకరణ లొల్లి..

హైదరాబాద్,తెలంగాణ కాంగ్రెస్‌లో కొత్త పంచాయతీ తెరపైకి వచ్చింది. కాంగ్రెస్ పార్టీ అన్నాకా పంచాయతీలు కొత్తేముంది..ఏ గొడవ లేకపోతేనే న్యూస్ కదా అంటారా. అవును ఇప్పుడు తలెత్తిన లొల్లి మాత్రం సరికొత్తదనే చెప్పాలి. పార్టీలో ఒకరిపై మరొకరు ఫిర్యాదు చేసుకోవడం కామన్..కానీ ఇప్పుడు ఏకంగా కొందరు ప్రజాప్రతినిధులు, లీడర్లను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ హాట్ టాపిక్ అవుతోంది. తాము టార్గెట్ చేస్తున్న నేతల సస్పెన్షన్ కోసం పార్టీ వేదికలతో పాటు..సమావేశాలు పెట్టుకుని మరీ గొంతెత్తున్నారు. సొంత పార్టీ, పైగా అధికార పార్టీలో ఎంపీ, ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయాలనే డిమాండ్ కాంగ్రెస్‌లో కాక రేపుతోంది.ఎస్సీ వర్గీకరణ అంశం కాంగ్రెస్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తోందట. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వర్గీకరణ చేసి తీరుతామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అవసరమైతే ప్రస్తుత నోటిఫికేషన్లకు వర్తించేలా చేసి మాదిగ సామాజికవర్గానికి చెందిన అభ్యర్థులకు మేలు కలిగేలా చూస్తామని అసెంబ్లీ వేదికగా హామీ ఇచ్చారు ముఖ్యమంత్రి.

ఏకసభ్య కమిషన్ వేయాలని సూచన

కారణాలేంటో తెలియదు కానీ డీఎస్సీ వంటి ఉద్యోగ నియామకాల విషయంలో వర్గీకరణ రిజర్వేషన్లు ఇంప్లిమెంట్ చేయలేదు. అయినా వర్గీకరణ ఇంప్లిమెంటేషన్ కోసం ప్రభుత్వం మినిస్టర్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రివర్గ ఉప సంఘం వేసింది. మంత్రి ఉత్తమ్ కమిటీ ప్రభుత్వానికి నివేదిక కూడా ఇచ్చింది. వర్గీకరణ ఇంప్లిమెంటేషన్ కోసం రిటైర్డ్ న్యాయ్యమూర్తి ఆధ్వర్యంలో ఏక సభ్య కమిషన్ వేయాలని సూచించింది. రిటైర్డ్ జడ్జి కమిషన్ కూడా డిసెంబర్ 14లోపు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని డెడ్‌లైన్ విధించారు.ఇదంతా బాగానే ఉన్నా..ప్రభుత్వంలో కీలకంగా ఉన్న మాల సామాజికవర్గానికి చెందిన నేతలు ఎస్సీ వర్గీకరణను అడ్డుకునే కుట్రలు చేస్తున్నారని..కాంగ్రెస్ పార్టీలోని మాదిగ సామాజికవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు ఆరోపిస్తున్నారు. మాల సామాజికవర్గానికి చెందిన నేతలు తరచూ సమావేశాలు పెట్టుకుని.. వర్గీకరణ




ఎలా జరుగుతుందో చూస్తామని కామెంట్స్ చేస్తున్నారట.

నేతల ఆందోళన

ఇదే ఇప్పుడు మాదిగ వర్గానికి చెందిన నేతలకు కోపం తెప్పిస్తుందంటున్నారు. పార్టీ వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంటే.. దానికి కట్టుబడి ఉండాల్సిన నేతలు వ్యతిరేకంగా కామెంట్స్ చేయడం ఏంటంటూ మాదిగ సామాజికవర్గం నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మాల సామాజికవర్గానికి చెందిన ఓ ఇద్దరు ఎంపీలు, ఇద్దరు ఎమ్మెల్యేలతో పాటు ముఖ్య పదవుల్లో ఉన్న పలువురు నేతలు కూడా వర్గీకరణను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని మాదిగ నేతలు ఆరోపిస్తున్నారు. పార్టీ విస్తృత స్థాయి సమావేశాల్లో కూడా ఈ విషయంపై గొంతెత్తారు మాదిగ నేతలు.తాజాగా రెండు రోజుల క్రితం నల్లగొండలో మాదిగ నేతలు సమావేశమై..మాల నేతల తీరుపై గరం గరం అయ్యారు. వెంటనే పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న మాల నేతలను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అధికార కాంగ్రెస్‌లో తలెత్తిన ఈ కొత్త పంచాయితీని సర్కారు పెద్దలు ఎలా పరిష్కరిస్తారనేది ఇప్పుడు సస్పెన్స్‌గా మారింది.

## ముమ్మాటికీ ప్రభుత్వ నిర్లక్ష్యమే..: హరీశ్ రావు

హైదరాబాద్: ఫుడ్ పాయిజన్‌తో చనిపోయిన వాంకిడి ఆశ్రమ పాఠశాల విద్యార్థిని శైలజ కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న ఆసిఫాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవా లక్ష్మిని పోలీసులు అడ్డుకోవడంపై సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బిడ్డను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ తల్లిదండ్రులకు భరోసా ఇచ్చేందుకు వారి గ్రామానికి వెళ్తున్న ఎమ్మెల్యేతోపాటు ప్రజాప్రతినిధులను అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. తల్లిదండ్రుల ఆవేదనను ప్రపంచానికి చూపేందుకు వెళ్తున్న మీడియాను సైతం గ్రామానికి పది కిలోమీటర్ల దూరంలో బ్యారికెడ్లు వేసి అడ్డుకోవడం అప్రజాస్వామికమని, మీడియా స్వేచ్ఛను హరించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.వాంకిడి గురుకుల విద్యార్థిని ప్రాణాలు కోల్పోవడం ముమ్మాటికీ ప్రభుత్వ నిర్లక్ష్యమేనని చెప్పారు. ప్రభుత్వం తమ తప్పేం లేదన్నట్లు వ్యవహరించినంత మాత్రాన విద్యార్థిని ప్రాణం తీసిన పాపం ఊరికే పోదన్నారు. జాతీయ రాజ్యాంగ దినోత్సవం అంటూ దేశ వ్యాప్తంగా గొప్పగా జరుపుకుంటున్నాం కానీ, ఆ రాజ్యాంగ సూత్రాలను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా



తుంగలో తొక్కుతున్నదని మండిపడ్డారు. ప్రశ్నిస్తే కేసులు, గొంతెత్తితే దాడులు, ప్రజా ప్రతినిధుల హౌజ్ అరెస్టులు, మీడియాపై కఠిన ఆంక్షలని విమర్శించారు. ఇదేమి రాజ్యం రేవంత్ రెడ్డి అంటూ ఎక్స్ వేదికగా నిలదీశారు.

## సంపాదకీయం

బుధవారం 27-11-2024

# మూడవ ప్రపంచ యుద్ధం మొదలైందా!

ఉక్రెయిన్ యుద్ధంలో రష్యా రెడ్ లైన్‌ని అమెరికా దాటింది. రష్యా భూభాగంలోకి దీర్ఘ శ్రేణి క్షిపణి ప్రయోగించేలా ఉక్రెయిన్‌కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చి.. పంచాయితీని పరాకాష్టకు చేర్చింది. ఉక్రెయిన్ ఇప్పటికే ఈ తరహా క్షిపణులను రష్యా భూభాగంలోకి ప్రయోగిస్తోంది. దీనికి రష్యా స్పందన ఎలా ఉండబోతోందనేదే ఇప్పుడు ప్రశ్న. తాజా పరిణామాలతో సంక్షోభం మరింత ముదిరి యావత్ ప్రపంచాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. అమెరికా.. దాని పశ్చిమ మిత్రులు తాను గీసిన గీత దాటితే అణ్వస్త్ర ప్రయోగానికి కూడా వెనకాడనని రష్యా అధినేత పుతిన్ హెచ్చరిస్తూ వస్తున్నారు. అయితే, పశ్చిమ దేశాలు ఈ హెచ్చరికలను పెడచెవిన పెడుతూ వచ్చాయి. శాంతి స్థాపనకు చిత్తశుద్ధితో ప్రయత్నించక పోగా ...ఉక్రెయిన్ కు విచ్చలవిడిగా మిలటరీ సాయం అందిస్తూ ఉక్రెయిన్ ప్రజలను మరింతగా నిప్పుల కొలిమిలోకి తోస్తున్నాయి. బైడెన్ సర్కారు తాజా నిర్ణయానికి స్పందనగా పుతిన్ అణ్వస్త్ర ప్రయోగానికి మార్గం సుగమం చేసేలా ఓ దస్త్రంపై సంతకం చేశారు. అణ్వాయుధాలు కలిగిన దేశం సాయంతో ఏ దేశమైనా తమపై దాడి చేస్తే.. దాన్ని సంయుక్త దాడిగానే పరిగణిస్తామని అందులో పేర్కొన్నారు. అదే సమయంలో కీవ్ దళాలు రష్యా ప్రధాన భూభాగంపై క్షిపణులతో దాడులు చేశాయి. దీనికి ప్రతీకారంగా మాస్కో దాడి చేయవచ్చనే భయంతో కీవ్‌లోని అమెరికా దౌత్య కార్యాలయాన్ని ఖాళీ చేసింది. ఈనేపథ్యంలోనే రష్యా గురువారం ఉక్రెయిన్‌పై సరికొత్త క్షిపణితో దాడి చేసింది. ఈ కొత్త బాలిస్టిక్ క్షిపణిని ఒరేష్నిక్ అని పిలుస్తున్నారు. ఇది హైపర్‌సోనిక్ మీడియం-రేంజ్ బాలిస్టిక్ మిసైల్. ధ్వని వేగం కంటే 10 రెట్లు ఎక్కువ వేగంతో ఇది ప్రయాణిస్తుంది..దీనిని అడ్డుకోవటం దాదాపు అసాధ్యం. దీని రేంజ్ 5,000 కి.మీ. ఇది యూరప్ తో పాటు అమెరికా పశ్చిమ తీరాన్ని తాకగలదు. యునైటెడ్ స్టేట్స్, బ్రిటన్ తమ క్షిపణులతో రష్యా ప్రధాన భూభాగంపై దాడి చేయడానికి ఉక్రెయిన్‌ను అనుమతించటం ద్వారా ఈ యుద్ధం ప్రపంచ సంక్షోభానికి దారితీస్తోందన్నారు పుతిన్. తాజా ఉద్రిక్తతల నేపథ్యంలో రష్యా పొరుగునున్న యూరప్ దేశాలు అప్రమత్తమయ్యాయి. చిన్న పిల్లల ఆహార పదార్థాలు, ఔషధాలు, తాగునీటిని నిల్వ చేసుకోవాలని కొన్ని నాటో దేశాలు తమ ప్రజలకు సూచించాయి. అయితే, అమెరికా కొత్త అధ్యక్షుడు కొలువుదీరటానికి కేవలం కొన్ని వారాల ముందు బైడెన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అనుమానాలకు తావిస్తోంది. ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తరువాత ఉక్రెయిన్ పట్ల అమెరికా ప్రాధాన్యత తగ్గుతుంది. ఈలోగా, యుద్ధ తీవ్రతను మరింత పెంచి రష్యాపై ఒత్తిడి తేవాలనేది బైడెన్ ప్రభుత్వం ప్లాన్ లా అనిపిస్తోంది. అయితే ప్రస్తుత పరిణామాలు యుద్ధాన్ని ఎటువైపు తీసుకువెళతాయో ఎవరూ చెప్పలేరు. కొందరైతే, ఇప్పటికే మూడవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైందని అంటున్నారు. ప్రపంచం వాస్తవానికి మూడవ ప్రపంచ యుద్ధంలోకి అడుగుపెట్టిందని ఉక్రెయిన్ మిలటరీ మాజీ చీఫ్, బ్రిటన్ రాయబారి వలేరీ జులుజ్నీ ప్రకటించారు. రష్యా ఉత్తర కొరియా దళాలను, ఇరాన్ ఆయుధాల వినియోగాన్ని జులుజ్ని ప్రత్యేకంగా ప్రస్తావించారాయన. ఉక్రెయిన్ యుద్ధం దాని ప్రాంతీయ సరిహద్దులను దాటిందని చెప్పారు. ఇక తన భద్రతకు నాటో నుంచి ముప్పు ఏర్పడినపుడు రష్యా అణ్వాయుధాను ఆశ్రయించటం అనివార్యం అవుతుంది. అమెరికా, పశ్చిమ దేశాలు పుతిన్ ను ఆ దిశగా నడిపిస్తున్నాయి. ఇప్పటికే రష్యా అణుదాడులకు సంసిద్ధమవుతోంది. అయితే ఇప్పటికిప్పుడు పుతిన్ అణు మీట నొక్కుతాడని అనుకోలేము. రాబోవు రోజులలో ఉక్రెయిన్ దాడుల తీవ్రత, జరిగే నష్టంపై రష్యా స్పందన ఆధారపడి ఉంటుంది. ఏదేమైనా... ఈ యుద్ధంలో ఉక్రెయిన్‌కు తీవ్ర నష్టం మాత్రం తప్పదు. అమెరికాతో శతృత్వం ప్రమాదకరం... కానీ అమెరికాతో స్నేహం ప్రాణాంతకం.. అని అమెరికా మాజీ విదేశాంగ మంత్రి హెన్రీ కిస్సింజర్ అన్న మాటలు ఈ సందర్భంగా గుర్తుకువస్తున్నాయి!!

# అదానీని కావాలనే టార్గెట్ చేస్తున్నారా?



న్యూఢిల్లీ,భారత పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీపై మరోసారి అమెరికా సంచలన ఆరోపణలు చేసింది. విద్యుత్ ప్రాజెక్టులకు సంబంధించి నాలుగు రాష్ట్రాల్లోని అధికారులకు భారీగా లంచం ఇచ్చారని అభియోగాలు మోపింది. అమెరికాకు చెందిన అజూర్ పవర్‌తో కలిసి అదానీ గ్రీన్ ఎనర్జీ, ఎస్ఈసీఐతో 12 జీడబ్ల్యూ సౌర విద్యుత్ ఒప్పందాన్ని పొందిందని ఆరోపించింది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా నాలుగు కేసులు పెట్టారు అదానీ గ్రూప్ మీద. రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలను ఖరీదైన విద్యుత్ ఒప్పందాలు అంగీకరించేలా చేయడానికి, ఈ కంపెనీలు భారతదేశంలోని నాలుగు రాష్ట్రాలకు 256 మిలియన్ డాలర్లు లంచంగా ఇచ్చారని ఆరోపించింది.

### టార్గెట్ అదానీ?

తమపై వచ్చిన ఆరోపణలను అదానీ గ్రూప్ ఖండించింది. న్యాయపరంగా ఎదుర్కొంటామని చెబుతోంది. అయితే ఇప్పుడు అర్జంటుగా బైడెన్ సర్కార్ ఎందుకు అదానీని టార్గెట్ చేసిందనేది పెద్ద ప్రశ్న. అమెరికాలో ఎన్నికలు జరిగిపోయాయి. ట్రంప్ భారీ విజయం సాధించారు. దీని ప్రకారం వచ్చే ఏడాది జనవరి 20 తరువాత ట్రంప్ ప్రభుత్వం వస్తుంది. అయితే అది అవడానికి ఇంకా దాదాపు రెండు నెలలు టైమ్ ఉంది. ఈలోపు ట్రంప్, అతని మద్దతుదారులను బైడెన్ ప్రభుత్వం టార్గెట్ చేసిందా అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఇప్పుడు అర్జంటుగా అదానీ మీద కేసులు పెట్టడం చూస్తే లాగే అనిపిస్తోంది అంటున్నారు ఓ వర్గానికి చెందిన వారు, అదానీ సపోర్టర్లు. అమెరికా అధ్యక్ష ఎన్నికల సమయంలో ట్రంప్‌పై కాల్పులు జరిగాయి. ఆ సందర్భంలో అదానీ కొత్త అధ్యక్షుడకి మద్దుతుగా నిలిచారు. అలాగే ట్రంప్ గెలిచినప్పుడు విషెస్ చెబుతూ పోస్ట్ కూడా పెట్టారు. అయితే ప్రస్తుతం అమెరికాలోని డెమోక్రాట్లు, డెమోక్రాట్ లాబీయిస్టుల మద్దతుతో చైనా కంపెనీలు ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. అవి యునైటెడ్ స్టేట్స్ ఇన్‌ఫ్రా అండ్ ఎనర్జీ ప్రాజెక్టులో 10 బిలియన్ డాలర్లు పెట్టుబడులు పెడతాయని హామీ ఇచ్చాయి. అయితే ట్రంప్ దీనికి వ్యతిరేకం అనే అనుమానాలున్నాయి. రంప్ వస్తే చైనాకు అడ్డుకట్ట వేస్తారు. అందులో ఆయన అదానీని ఉపయోగించుకోవచ్చనే వాదన ఉంది. ఇప్పటికే చైనా వాణిజ్య దురాక్రమణను ఎదుర్కోవడానికి అదానీ కీలకంగా వ్యవహరిస్తున్నారు. అదానీ కొలంబోలో ఒక ఓడరేవును, ఇజ్రాయెల్ హైఫాలో, టాంజానియాల్లో ఓడ రేవుల్ని నిర్మిస్తున్నారు. ఇది భౌగోళికంగా, రాజకీయంగా కీలకంగా మారింది. ఈ నేపథ్యంలోనే త్వరలో దిగిపోబోతున్న బైడెన్ ప్రభుత్వం.. ఉద్దేశపూర్వకంగానే ఈ ఆరోపణలు చేస్తోందని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గతంలో హిండెన్ బర్గ్ రిపోర్టులాగే తాజా ఆరోపణలు భారతీయ పారిశ్రామికవేత్తల పరువు తీయడానికే ప్రయత్నిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దానికి తోడు అదానీపై ఆరోపణలు చేసిన ప్రాసిక్యూటర్ బ్రియాన్ పీస్‌కు డెమోక్రాట్ నేతలతో మంచి సంబంధాలు ఉండటం...ఈ అనుమానాలకు మరింత బలాన్ని చేకూరుస్తోంది. బ్రియాన్ పీస్‌కి డెమోక్రాట్ సెనేటర్ చక్ షుమర్ తో సంబంధాలున్నాయని తెలుస్తోంది. పీస్ జ్యుడీషియల్ నియామకంలో కూడా షుమెర్ పాత్ర ఉంది.

### ఇండియాలో లంచాలు ఇస్తే అమెరికాలో కేసులు ఎలా?

అదానీపై కేసుల విషయంలో అందరినీ ఆశ్చర్యపుస్తున్న మరో విషయం ఇది. ఆరోపణలు చేసిన అమెరికా ప్రాసిక్యూటరే స్వయంగా అదానీ గ్రూప్ ఇండియాలో రాష్ట్రాలకు లంచాలు ఇచ్చిందని చెప్పారు. అదానీ గ్రూప్ మీద ఆరోపణలు చేసిన ప్రాసిక్యూటర్ పీస్ అన్ని ఆధారాలను పక్కాగా సేకరించిన తర్వాతనే ప్రొసీడ్ అయ్యారు. అదానీ కంపెనీ ఎవరెవరికి, ఎంత లంచం ఇచ్చింది అన్నది ప్రూఫ్స్‌తో సహా వారి దగ్గర ఉన్నాయి. అయితే అలాంటప్పుడు ఇండియాలో కదా కేసులు పెట్టాలి. అమెరికా వాళ్ళు ఎందుకు మధ్యలో జోక్యం చేసుకున్నారు. దీనికి ఒక కారణం ఉంది.అమెరికాలో ఫారెన్ కరెప్ట్ ప్రాక్టీసెస్ అనే చట్టం ఉంది. ఇది ఎప్పటి నుంచో అమెరికాలో ఉంది. అయితే ఈ మ్య దీన్ని మరింత కఠినతరం చేశారు. ఇంకా చాలా స్ట్రిక్ట్‌గా అమలు చేశారు. ఇప్పుడు ఇదే అదానీ గ్రూప్ మెడకు చుట్టుకుంది. దీని ప్రకార అమెరికాఓ ఎవరైనా వ్యాపారం చేద్దాం అనుకున్ఆ, నిధులు సమీకరించుదాం అనుకున్నా వారికి క్లీన్ రికార్డ్ ఉండాలి. అమెరికాలోనే కాదు మొత్తం ప్రపంచంలోనే వాళ్ళు ఏ ఆర్థిక నేరాలకు పాల్పడలేదు అని రికార్డ్ ఉండాలి. అమెరికా నిజాయితీకి అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. ఏ కంపెనీ అయినా తమను అప్రోచ్ అయ్యాక అమెరికా చట్ట ప్రకారం ఇవన్నీ పరిశీలిస్తారు. అమెరికాలో వ్యాపారం చేసే ముందు ఈ యాక్ట్ మీద సంతకం పెట్టించుకుంటారు. అలా సంతకం చేసిన తర్వాత తప్పులు బయటపడ్డాయో కేసులు వేసేస్తారు. ఇప్పుడు అదానీ కంపెనీ విషయంలో అదే జరిగింది. అమెరికా ఆరోపణలు చేసింది అదానీ గ్రీన్ ఎనర్జీపైన మాత్రమే...మొత్తం గ్రూప్ మీద కాదు. ఎందుకంటే అదానీ గ్రీన్ ఎనర్జీ అనే కంపెనీ బాండ్ల రూపంలో అమెరికాలో 600 మిలియన్ డాలర్లు అంటే 5 వేల 600 కోట్ల రూపాయల నిధులు సేకరించే పని పెట్టుకుంది. బాండ్లు, అప్పుల రూపంగా మొత్తం 25వేల కోట్ల రూపాయల వరకు సేకరించారు. ఇంత అప్పు తీసుకుంటున్నప్పుడు ఎవరైనా ఆదాయం కచ్చితంగా అడుగుతారు. అమెరికాలో అప్పులు ఇచ్చేందుకు రెడీ అయిన వాళ్ళు కూడా అడిగారు. అదానీ కంపెనీ మొత్తం తన వ్యాపారం, వచ్చే ఆదాయం, అందులోని లాభాల గురించి చెప్పింది. ఇండియాలో సోలార్ ఎనర్జీ ఒప్పందాలు...దానిపై వచ్చే రాబడి లెక్కలతో సహా చూపించింది. దాని ప్రకారం 20 ఏళ్లలో 16వేల 800 కోట్ల రూపాయల లాభం వస్తుందని చెప్పింది. ఇంత వరకు అంతా బాగానే అయింది. లాభం బాగా వస్తుంది కాబట్టి చాలా మంది అప్పులు ఇవ్వడానికి ముందుకు వచ్చారు. అమెరికన్ ఇన్వెస్టర్లతో పాటు కెనడా, ఇతర దేశాల ఇన్వెస్టర్లు కూడా నిధులు సమకూర్చిన వాళ్లలో ఉన్నారు. అది కూడా ఏకంగా 2100 కోట్ రూపాయలను లంచంగా ఇచ్చిందని తేలింది. ఇది అమెరికా కోర్టుకు తెలిసిపోయింది. అక్కడ అదానీ గ్రీన్ ఎనర్జీని పట్టుకుంది. కేసులు పెట్టింది. అయితే అదానీ గ్రూప్ భారత్‌లో పలు రాష్ట్రాలకు ఎందుకు లంచం ఇచ్చిందనేది...అదే పెద్ద కథ మళ్ళీ. అదానీ కేసును సెక్ టేకప్ చేసింది. సెక్ అంటే.. అమెరికా సెక్యూరిటీ ఎక్స్‌చేంజ్ కమిషన్. ఇది ఒక కేసును టేకప్ చేసి, అందులో ఫ్రాడ్ జరిగిందని గుర్తిస్తే అంత తేలికగా వదిలి పెట్టదు. పైగా అమెరికా సెక్యూరిటీ ఎక్స్‌చేంజ్ కమిషన్‌కు యాక్టింగ్ డైరెక్టర్లుగా ఇద్దరు ఇండియన్ ఇన్వెస్టిగేటర్లే ఉన్నారు. ఇందులో ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్టింగ్ డైరెక్టర్‌గా సంజయ్ వాద్వా ఉంటే.. కేసును పర్యవేక్షిస్తున్న వాళ్ళల్లో తేజల్ డి షా ఉన్నారు. ఇద్దరూ చాలా గట్టివాళ్ళని పేరుంది. ఎలాంటి ఎవిడెన్స్ లేకుండా వీళ్ళు కేసును ముందుకు తీసకెళ్ళనివ్వరు. అలాంటిది ఇప్పుడు అదానీ కేసు ఇంత వరకు వచ్చిందంటే కచ్చితంగా తప్పు జరిగింది అనే అర్థం అంటున్నారు. అదీకాక అమెరికాలో నిధులు సేకరించుకుని.. ఇండియాలో లంచాలు ఇచ్చి గొప్పోళ్ళు అయిపోతామంటే మేమెందుకు ఊరుకుంటామని యూఎస్ కోర్టు అంటోంది. అయితే ఇదంతా అదానీకి తెలిసే జరిగిందా...లేదా కింది అధికారులు చేస్తే అతని తలకు చుట్టుకుందా? కింది అధికారులు చేసి దానికి అదానీకి శిక్ష వేస్తారా అని ఇండియాలో చాలా మంది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కానీ న్యూయార్క్ ఫెడరల్ ప్రాసిక్యూటర్లు దీని గురించి పెద్ద సంచలన విషయమే చెప్పారు. ఏఏ రాష్ట్రాల్లో అదానీ గ్రూప్ లంచాలు ఇచ్చిందో..అక్కడ అధికారులకు, రాజకీయనాయకులకు గౌతమ్ అదానీనే స్వయంగా వెళ్ళి లంచాలు ఇచ్చారని చెప్పారు. వీటన్నిటికి సంబంధించి పెద్ పెద్ద ప్రూఫ్ లే తమ దగ్గర ఉన్నాయని కూడా చెబుతున్నారు. లంచం వ్యవహారంలో గౌతమ్ అదానీని డైరెక్టుగా పిలవకుండా 'న్యూమెరో యునో', 'బిగ్ మ్యాన్' అనే కోడ్ పేర్లతో అదానీ పేరుని ప్రైవేట్‌గా ప్రస్తావించారనే ఆధారాలు ఉన్నాయని చెబుతున్నారు. అందుకే ఈ కేసులో ఎఫ్‌బీఐ కూడా వేలు పెట్టింది. ఇక ఇప్పుడు అదానీ గ్రూప్ మీద ఎంత తొందరగా ఛార్జ్ తీసుకుంటారనేది అసలు ప్రశ్న. కేసును వేగంగా కదిలించి వెంట వెంటనే యాక్షన్స్ తీసుకుంటారా లేదా అనేది చూడాలి. కొన్ని మీడియాల్లో అదానీ, మరికొందరి మీద అరెట్ వారెంట్లు కూడా జారీ అయ్యాయి అని వార్తలు వచ్చాయి. అదే కనుక జరిగితే అదానీని భారత్ అమెరికాకు అప్పగిస్తుందా లేదా అనేది పెద్ద క్వశ్చన్. లేదా ఈ కేసు రెండు, మూడు నెలు సాగింది. ఈ లోపు ట్రంప్ ప్రభుత్వం వచ్చేసింది అంటే మొత్తం అంతా మారిపోవచ్చును. అసలే అదానీకి, ట్రంప్‌కు మంచి సంబంధాలున్నాయి. ట్రంప్‌కు శుభాకాంక్షలు చెబుతూ.. త్వరలోనే అమెరికాలో 10 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టబోతున్నామని, 15వేల ఉద్యోగాలు కల్పిస్తామని ట్వీట్ చేశారు గౌతమ్ అదానీ. మరోవైపు ట్రంప్ కూడా గ్రీన్ ఎనర్జీని ఎంకరే చేస్తామని చెప్పారు. అలాంటప్పుడు అదానీపై యాక్షన్ తీసుకోవడం డౌటే. కాబట్టి అదానీపై కేసు ఏ మలుపు తిరుగుతుందో తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.

# మహా పీఠంపై ఎవరు? తెరపైకి కొత్త ముఖాలు !



ముంబై:మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. 'మహాయుతి' బంపర్ మెజార్టీ సాధించింది. అయితే, ఇప్పుడు వినిపిస్తున్న ప్రధాన ప్రశ్న.. ముఖ్యమంత్రి పదవి ఎవరికి ఇస్తారు? కూటమిలోని బీజేపీ, ఎన్సీపీ, శివసేనల్లో ఏ పార్టీకి ఆ పదవి దక్కుతుంది? ఏ నేత ఆ కుర్చీలో కూర్చుంటారనేది ఆసక్తి కలిగిస్తున్న ప్రశ్న. శివసేన నేత ఏక్‌నాథ్ శిందే ఆ పదవిని వదులుకుని అత్యధికంగా 132 సీట్లు గెలిచిన బీజేపీకి చెందిన మాజీ సీఎం దేవేంద్ర ఫడణవీస్‌కు మద్దతు ఇస్తారా?ఒకవేళ ఎక్కువ సీట్లు గెలిచిన బీజేపీకే సీఎం పదవి ఇస్తే ఫడణవీస్‌కే అవకాశం దొరుకుతుందా? లేదంటే కొత్తవారికి చాన్స్ వస్తుందా? కూటమిలోని మరో పార్టీ నేషనలిస్ట్ కాంగ్రెస్ నేత అజిత్ పవార్ కూడా రేసులోకి వస్తారా? ఈ ప్రశ్నలన్నిటికీ సమాధానం దొరికితే కొత్త సీఎం ఎవరనే ప్రశ్నకు జవాబు చెప్పడం సులభమవుతుంది. హారాష్ట్ర ముఖ్యమంత్రిగా ఏక్‌నాథ్ శిందే ఉన్నప్పటికీ ఎన్నికలకు ముందు కూటమి ఆయన్ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించలేదు. మహా వికాస్ అఘాడి పరిస్థితీ అదే. ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటిస్తే తమ మధ్య గొడవలు రావచ్చని పార్టీల నేతలు ఆందోళన చెంది ఉండవచ్చు. అందుకే ఈ వ్యవహారాన్ని ఎన్నికల తర్వాత తేల్చుకోవాలని భావించి ముందుగా ప్రకటన చేయలేదు. కానీ, ఇప్పుడు నిర్ణయం తీసుకోవాల్సిన సమయం వచ్చేసింది. ఎన్నికలకు ముందు మహా వికాస్ అఘాడిలో ముఖ్యమంత్రి పదవి మీద చాలా గందరగోళం ఉంది. ఉద్ధవ్ ఠాక్రే స్వయంగా ముఖ్యమంత్రి పదవికి ముందుకు రావడానికి ఆసక్తి చూపించారు. అయితే కూటమిలోని మరో రెండు పార్టీలు కాంగ్రెస్, ఎన్సీపీ ఈ ప్రతిపాదనను అంగీకరించలేదు. ఇక 'మహాయుతి'లో ఎన్నికలకు ముందు అలాంటి గందగోళం లేదు. ఈ కూటమి కూడా సీఎం అభ్యర్థిని ముందుగా ప్రకటించనప్పటికీ నేతలెవరూ దానిపై ఆసక్తి కనబరుస్తూ ప్రకటనలేమీ చేయలేదు. అయితే.. ఇప్పుడు ముఖ్యమంత్రి పదవికి అనేక 'ఆప్షన్స్' ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. బీజేపీ అతి పెద్ద పార్టీగా అవతరించింది కాబట్టి ఆ పార్టీ నేత సీఎం కావడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అయితే, త్వరలో ముంబయి కార్పొరేషన్ సహా, రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనుండడంతో అవన్నీ దృష్టిలో పెట్టుకుని బీజేపీలోనే కొత్త ముఖాలను తీసుకువచ్చే అవకాశం కూడా లేకపోలేదు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత అదే నేతను సీఎంగా కొనసాగించడం లేదాఎన్నికల ఫలితాల తర్వాత మరొకరికి అవకాశం ఇవ్వడం కూడా జరగొచ్చని అభిప్రాయపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికలు, మరాఠా రిజర్వేషన్లపై కోర్టు నిర్ణయం వెలువడే వరకు ఏక్‌నాథ్ శిందేను ముఖ్యమంత్రిగా కొనసాగించడం మరో ప్రత్యామ్నాయంగా కనిపిస్తోంది. 'మళ్లీ వస్తా' అని ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు ఫడణవీస్‌కు అవకాశం ఇచ్చే అవకాశాలనూ కొట్టిపారేయలేము. బీజేపీ నుంచే కొత్త వ్యక్తిని ముఖ్యమంత్రిని చేసి ఫడణవీస్‌ను కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకొనే అవకాశాలూ ఉండొచ్చు. అనేక ఆప్షన్స్ ఉన్నప్పటికీ ఏక్‌నాథ్ శిందే, ఫడణవీస్ ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. శివసేన, ఎన్సీపీలో సీఎం అభ్యర్థులు ఒక్కొక్కరే ఉన్నారు కానీ బీజేపీలో ఆ సంఖ్య పెద్దదే. ఫడణవీస్ కాకుండా వినిపించే మరో పేరు వినోద్ తావ్డే.హారాష్ట్ర రాజకీయాల నుంచి జాతీయ రాజకీయాల వరకు 'ఎదిగిన' వినోద్ తావ్డే 2014 నుంచి ముఖ్యమంత్రి రేసులో ఉన్నారు. ఆయన ఈసారి ముఖ్యమంత్రి కాగలరా? ఎన్నికలకు కేవలం ఒక రోజు ముందు, గోరేగావ్‌లోని వివంతా హోటల్ దగ్గర తావ్డే డబ్బు పంపిణీ చేస్తున్నారని ఆరోపిస్తూ బహుజన్ వికాస్ అఘాడి కార్యకర్తలు వినోద్ తావ్డేను చుట్టుముట్టారు.ఈ కేసు జనం నోళ్లలో నానింది. ఈ కేసు కారణంగా వినోద్ తావ్డేతో పాటు బీజేపీకి కూడా ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ సంఘటన జరగడానికి కొన్ని రోజుల ముందు, మహాయుతి కూటమి అధికారంలోకి వస్తే పాత ముఖాన్ని తిరిగి తీసుకురావచ్చు లేదా పూర్తిగా కొత్త ముఖాన్ని ఇవ్వవచ్చు అని తావ్డే అన్నారు.

# సీఐడీ మాజీ అదనపు ఎస్పీ విజయ్‌పాల్‌కు ఎదురుదెబ్బ

అమరావతి, ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో సీఐడీ మాజీ అదనపు ఎస్పీ విజయ్‌పాల్‌కు ఎదురుదెబ్బ తగిలింది. తనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన నేపథ్యంలో బెయిల్ మంజూరు చేయాలని సుప్రీంకోర్టును విజయ్‌పాల్ ఆశ్రయించారు. అయితే దీనిపై ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు, విజయ్‌పాల్ తరపు న్యాయవాదులు సుదీర్ఘ వాదనలు వినిపించారు. వారి వాదనలు విన్న అనంతరం జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ ప్రసన్న బి.వరలే ధర్మాసనం విజయపాల్ పిటిషన్‌ను కొట్టివేసింది. అసలు కస్టోడియల్ టార్చరే జరగలేదని, అరెస్టు వ్యవహారంతో విజయ్ పాల్‌కు ఎలాంటి సంబంధం లేదని ఆయన తరపు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు విపిపించారు. 2021లో ఘటన జరిగితే మూడేళ్ల తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ జరుపుతున్నారని సుప్రీంకోర్టు ధర్మాసనానికి సింఘ్వీ తెలిపారు. ఇప్పటివరకూ ఏ కోర్టూ రఘురామను టార్చర్ చేసినట్లు ధృవీకరించలేదని ఆయన చెప్పారు. రఘురామ అరెస్టు కావడంతో సుప్రీంకోర్టే బెయిల్ ఇచ్చి అతన్ని ఆర్మీ ఆస్పత్రికి చికిత్స కోసం పంపించిన తీరును ధర్మాసనానికి ఏపీ ప్రభుత్వం తరపు న్యాయవాది సిద్ధార్థ లూథ్ర వివరించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సికింద్రాబాద్ ఆర్మీ ఆస్పత్రి వైద్య నివేదిక కూడా ఇచ్చిందని, దానిలో స్పష్టంగా అన్ని అంశాలూ ఉన్నాయని లూథ్ర తెలిపారు. 2021 నుంచి ఇప్పటి వరకూ ఒక్కరోజూ రఘురామకృష్ణరాజు ఖాళీగా కూర్చోలేదని, న్యాయ పోరాటం చేస్తూనే ఉన్నారని సుప్రీంకోర్టుకు ఆయన తరపు న్యాయవాది సుయోధన్ చెప్పారు. ఆర్ఆర్ఆర్‌ను మేజిస్ట్రేట్ ఎదుట ప్రవేశపెట్టినప్పుడు ఆయన కాళ్లకైన గాయాలను న్యాయాధికారికి చూపగా... ఆ వివరాలను అధికారికంగా నమోదు చేశారని ధర్మాసనానికి సుయోధన్ చెప్పారు. సుప్రీంకోర్టు సూచనలతో స్వతంత్ర దర్యాప్తు చేయాలని ఏపీ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసినట్లు ఆయన సుప్రీంకోర్టుకు వెల్లడించారు. ఇంకా ఆ పిటిషన్ హైకోర్టులో పెండింగ్‌లోనే ఉందని రఘురామ న్యాయవాది చెప్పారు. మరోసారి వాదనలు వినిపించేందుకు సిద్ధం కాగా.. మేజిస్ట్రేట్ నమోదు చేసిన వివరాలపై సమాధానం ఉందా? అంటూ విజయ్‌పాల్ న్యాయవాది సింఘ్వీని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఎలాంటి సమాధానం చెప్పకపోవడంతో కేసు విచారణను సుప్రీంకోర్టు ముగించింది. విజయ్‌పాల్ పిటిషన్ కొట్టివేస్తూ జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ ప్రసన్న బి.వరలే ధర్మాసనం తీర్పు వెలువరించింది.

# నిజామాబాద్ జిల్లాలో దారుణం

నిజామాబాద్,నిజామాబాద్ జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. తండ్రి, కూతురు చెరువులో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ విషాదకర సంఘటన నిజామాబాద్ శివారులో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. నిజామాబాద్‌లోని ఇంద్రాపూర్‌కు చెందిన రఘుపతి ఏడాదిన్నర కూతురు నేహ బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతున్నది. కూతురు అనారోగ్యంతో మనస్థాపం చెందిన రఘుపతి నిజామాబాద్ శివారులోని న్యాల్క్ మాసాని చెరువులో కూతురితో కలిసి చెరువులో దూకాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గజ ఈతగాళ్ల సహకారంతో సహాయక చర్యలు ముమ్మరం చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కంచు కోటలను కూల్చేసిన పవన్

హైదరాబాద్,పవన్ కళ్యాణ్ పొలిటికల్ ఇమేజ్ తెలుగు రాష్ట్రాలను దాటింది. మహారాష్ట్రలో బిగ్ సౌండ్ చేసింది. దాంతో ఎపుడూ గెలిచే సీట్లు కంచుకోటలను కాంగ్రెస్ పవన్ దెబ్బకు కోల్పోయింది. మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ నాయకత్వంలోని మహాయుతి కూటమికి మొత్తం 288 సీట్లకు గానూ 233 సీట్లు దక్కాయి.ఇక బీజేపీ మిత్ర పక్షాలు సాధించిన ఈ ఘన విజయంలో పవన్ క్రెడిట్ ఎంత అన్న చర్చ అయితే సాగుతోంది. పవన్ కళ్యాణ్ ఈసారి కొన్ని కీలకమైన ప్రాంతాలలో పర్యటించి ఎన్డీయే తరఫున ప్రచారం చేశారు. అది కూడా పెద్ద ఎత్తున చేశారు. రెండు రోజుల పాటు పవన్ చేసిన ప్రచారం మొత్తం పది అసెంబ్లీ సీట్లలో సాగింది. అయితే ఈ సీట్లు అన్నీ కూడా బీజేపీకి మిత్రులకు దక్కడం విశేషం. అయితే ఇందులో ఏమి ఉంది అనుకోవడానికి లేదు. పవన్ ప్రచారం చేసిన సీట్లు చాలా వరకూ కాంగ్రెస్ దాని మిత్రులకు కంచుకోటలు. అక్కడ మరో పార్టీ గెలిచిన దాఖలాలు చాలా ఎన్నికల్లో లేవు.అలాంటి టఫ్ జాబ్ పవన్ కి ఇస్తే ఆయన దానిని చాలా ఈజీగా చేదించి బీజేపీని మిత్రులకు ఘన విజయం రూపంలో తీరాలకు చేర్చగలిగారు అని అంటున్నారు. కేంద్ర హెూం శాఖ మాజీ మంత్రి సుశీల్ కుమార్ షిండే, ఆయన కుమార్తె ప్రణతి షిండె షోలాపూర్ నుంచి ఏడు సార్లు గెలిచారు.అలాంటి కంచుకోట ఇపుడు మహాయుతి కూటమి వశం అయింది అంటే పవన్ ప్రచారం మహిమ అని అంటున్నారు. ఆ సీట్లో వేరే పార్టీ కొన్ని దశాబ్దాలుగా గెలిచింది లేదు అని అంటున్నారు. ఇలా షోలాపూర్ లో పవన్ వన్ మాన్ షోగా ప్రచారం సాగింది సూపర్ హిట్ అయింది అని అంటున్నారు. అంతే కాదు తెలుగు ప్రాంతాలు ఉన్న చోట పవన్ చేసిన ప్రచారాన్ని బ్రహ్మాండమైన ఆదరణ దక్కింది అని ఫలితాలు చెబుతున్నాయి.ఇక మహారాష్ట్ర ఫలితాలను కచ్చితంగా అంచనా వేసిక కేకే పవన్ ప్రచారం గురించి తనదైన విశ్లేషణ వినిపించారు. పవన్ ప్రభావం మహారాష్ట్ర ఎన్నికల్లో చాలా పెద్ద ఎత్తున ఉందని ఆయన చెప్పుకొచ్చారు. పవన్ ప్రచారం చేయడం వల్లనే ఎన్డీయేకు గట్టి పోటీగా ఉన్న చాలా సీట్లు అనుకూలంగా మారాయని అన్నారు. ఈ సీట్లు గతంలో ఎన్డీయే కూటమికి దక్కనివే అని అంటున్నారు. అంతే కాదు పవన్ ప్రచారం వల్ల ఈ సీట్ల వరకే కాకుండా మహారాష్ట్ర పరిసర ప్రాంతాలలో అనేక చోట్ల ఇతర బీజేపీ అభ్యర్థులు, ఎన్డీయే మిత్రులకు హెల్ప్ అయిందని అంటున్నారు.ఆయా చోట్లో కూడా గతానికంటే కూడా పెద్ద ఎత్తున మెజారిటీలతో వారు గెలిచారు అని ఉదహరిస్తున్నారు. ఇక పవన్ స్పీచ్ లో ఎమోషనల్ టచ్ ఉండడంతో పాటు ఓటర్లను ఎన్డీయేకు అను కూలంగా మార్చడంలో ఆయన పూర్తి స్థాయిలో సక్సెస్ అయ్యారని అంటు న్నారు. పవన్ మానియాను మహారాష్ట్ర ఎన్నికల్లో పెద్ద ఎత్తున సృష్టించగలి గారు అని అంటున్నారు. పవన్ కళ్యాణ్ ఈ విధంగా చేసిన ప్రచారంలో ఎన్డీయే కూటమికి భారీ రాజకీయ లబ్ది కలిగింది అని అంటున్నారు.ఇవన్నీ పక్కన పెడి తే పవన్ కళ్యాణ్ అభిమానులు జనసేన సైనికులు మా నాయకుడు నేషనల్ అని అంటున్నారు. అవును జాతీయ రాజకీయాల్లో పవన్ పాత్ర మరింతగా పెరిగేలా ఈ ప్రచారం దానికి తోడుగా ఫలితాలు ఉన్నాయని అంటున్నా రు.రానున్న రోజులలో పవన్ ప్రచారాన్ని మరింతంగా ఎన్డీయే నేతలు ఉపయో గించుకుంటారు అని అంటున్నారు. పవన్ కి సనాతన ధర్మ పరిరక్షకుడిగా ఉన్న గౌరవం, వెండితెర మీద ఆయనకు ఉన్న పవర్ ఫుల్ స్టార్ డం అలాగే ఏపీ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న ఇవన్నీ కలిస్తే దేశంలోని మిగిలిన రాష్ట్రాలలో పవన్ ప్రభావం చాలా ఎక్కువగా ఉ

# ప్రైవేట్ రంగంలో ప్రాజెక్టులు, రోడ్లు

అమరావతి, తెలుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు పబ్లిక్,ప్రైవేటు పార్టనర్ షిప్ గురించి ఇటీవలి కాలంలో బాగా ఫోకస్ పెడుతున్నారు. శీఘ్రగతిన అభివృద్ధితో పాటు,ప్రజల భాగస్వామ్యం ఉండేలా చూస్తున్నారు. ఇప్పటి వరకూ ఈ మోడల్ కొన్ని విభాగాల్లో అమలు చేస్తున్నారు. జాతీయ రహదారుల తరహాలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో రోడ్ల నిర్వహణను అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీకి అప్పగించాలని చంద్రబాబు యోచిస్తున్నారు. వారు టోల్ ఫీజు వసూలు చేసుకుంటారు. ఉభయ గోదావరి జిల్లాల్లోని రోడ్లపైన పైలట్ ప్రాజెక్టుగా టోల్‌గేట్లు ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు అసెంబ్లీలో చెప్పారు. ఈ క్రమంలో చంద్రబాబునాయుడు ఏపీలో అభివృద్ధి పనులకు ఈ మోడల్ అనుసరించాలనుకుంటున్నారు. అంటే రోడ్లను ప్రైవేటు కంపెనీలతో వేయిస్తారు. ప్రజల నుంచి టోల్ వసూలు చేస్తారు. ఇప్పటి వరకూ జాతీయ రహదారుల్లో ఈ విధానం ఉంది. ఇప్పుడు రాష్ట్ర రహదారులకూ తీసుకు వస్తారు. అలాగే గోదావరి నీటిని బనకచర్ల వరకూ తీసుకెళ్లేందుకూ ప్రైవేటు పెట్టుబడులను ఆహ్వానిస్తున్నారు. ఇందుకు రూ. 70వేల కోట్లు ఖర్చవుతాయి. అంటే ఆ డబ్బులూ ప్రజలు కట్టాల్సిందే. మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి, జిల్లా కేంద్రం నుంచి రాష్ట్ర,జాతీయ రహదారులకు వెళ్లే మార్గాల్లో టోల్‌గేట్లు ఏర్పాట్లు చేయాలని భావిస్తున్నట్లు సిఎం తెలిపారు. వాజ్‌పేయి ప్రధానిగా ఉన్నప్పుడు తానే పిపిపి పద్ధతిలో జాతీయ రహదారుల అభివృద్ధి ప్రతిపాదన చేశానని అప్పట్లో తనను అందరూ వ్యతిరేకించారని, కానీఇప్పుడు దేశ వ్యాప్తంగా నాలుగు, ఆరు, ఎనిమిది, 14 లైన్ల జాతీయ రహదారులు కూడా వచ్చాయన గుర్తు చేసుకున్నారు. గోదావరి నీటిని పెన్నాకు తరలించడానికి నదుల అనుసంధాన ప్రాజెక్టును చంద్రబాబు పరిశీలిస్తున్నారు. కృష్ణా నదికి తరలించిన గోదావరి మిగులు జలాలను ప్రకాశం బ్యారేజీ సమీపంలోని వైకుంఠపురం కు తరలిస్తారు. అక్కడ ప్రకాశం బ్యారేజీ తరహాలో బ్యారేజీ నిర్మిస్తారు. అక్కడి నుంచి బొల్లాపల్లికి తరలించేలా ప్రణాళిక రూపొందించారు. బొల్లాపల్లి రిజర్వాయరు నుంచి నల్లమల మీదుగా బనకచర్ల హెడ్‌రెగ్యులేటర్‌కు గోదావరి జలాలను తరలించేలా జల వనరుల శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఈ పథకాన్ని అమలు చేయడం వల్ల 22 టీఎంసీలను వెలిగొండ ప్రాజెక్టుకు సరఫరా చేయవచ్చని చెబుతున్నారు. ఇక బనకచర్ల కాంప్లెక్స్ నుంచి తెలుగు గంగ, గాలేరు-నగరి, హంద్రీనీవా ప్రాజెక్టులకు 140 టీఎంసీలను తరలించవచ్చని భావిస్తున్నారు. మొత్తంగా బొల్లాపల్లి రిజర్వాయర్ నుంచి బనకచర్ల హెడ్‌రెగ్యులేటర్‌కు 180 టీఎంసీల గోదావరి జలాలను తరలించే వీలుంది. ఈ ప్రాజెక్టు చేపట్టాలంటే రూ.70 వేల కోట్లు కావాలి. అంత మొత్తం ప్రభుత్వం వద్ద ఉండదు. అందుకే చంద్రబాబు ఖఖఖ మోడల్ గురించి ఆలోచిస్తున్నారు. రోడ్లు, ప్రాజెక్టులు ప్రైవేటు, ప్రభుత్వ పార్టనర్ షిప్‌లో ప్రాజెక్టుల్ని నిర్మిస్తారు. ఆ ప్రాజెక్టు ద్వారా ఆయా కంపెనీలు ఆదాయం సంపాదించుకునే మార్గాలు చూపిస్తారు. టోల్ వసూలు చేస్తారా నీటి తీరువా వసూలు చేస్తారా మరొకటా అన్నది తర్వాత. రైతుల పంటలకు కావాల్సినంత నీరు సదుపాయం వస్తే.. అంత కంటే కావాల్సిందేమీ ఉండదని అంచనా వేస్తున్నారు. ఖఖఖ విధానంతో ఏపీని అభివృద్ధి చేస్తామని చంద్రబాబు ఎన్నికలకు ముందు నుంచీ చెబుతున్నారు . ప్రజల ఆదాయాలను పెంచితే వారు ఈ విధా నం ద్వారా మేలు జరిగితే ఎంతో కొంత పన్నులు కట్టేందుకు సిద్ధంగా ఉంటారు. మేలు జరగకపోతే మాత్రం ప్రజా వ్యతిరేకత వచ్చే అవకాశం ఉంటుంది.

# వరుడి మెడలో దండను లాక్కెళ్లిన ట్రక్ డ్రైవర్

లక్నో,ఉత్తరప్రదేశ్‌లో ఓ పెళ్లి వేడుకలో ఊహించని సీన్ జరిగింది. మరికాసేపట్లో పెళ్లి జరుగుతుందనంగా.. వరుడు ఎంతో ఉత్సాహంగా గుర్రంపై ఊరేగింపుగా వేదిక వద్దకు బయల్దేరాడు. మెడలో కరెన్సీ దండతో డప్పు వాయిద్యాలు, డ్యాన్సుల మధ్య ఎంతో ఉత్సాహంగా వెళ్తున్నాడు. ఇంతలో ఊహించని ఘటన చోటు చేసుకుంది. అటుగా వెళ్తున్న ఓమినీ ట్రక్ డ్రైవర్.. వరుడి మెడలోని కరెన్సీ మాలను లాక్కెళ్లిపోయాడు. ఈ ఘటన మీరట్‌లో చోటు చేసుకుంది. వెంటనే అప్రమత్తమైన వరుడు.. పెళ్లి మండపానికి బదులు మాల కోసం ఆ ట్రక్ డ్రైవర్ వెంట పరిగెత్తాడు. గుర్రం దిగి బైక్ ఎక్కాడు. హైవే వెంబడి ట్రక్‌ను వెంబడించాడు. సినిమా లెవల్లో ట్రక్‌పైకెక్కి క్యాబిన్లోకి దూరాడు. తన డబ్బుల దండను డ్రైవర్ వద్ద నుంచి లాక్కొన్నాడు. అనంతరం వాహనం ఆపి సదరు డ్రైవర్‌ను చితకొట్టాడు. ఇంతలో వరుడి బంధువులు కూడా అక్కడికి చేరుకొని అంతా కలిసి ట్రక్ డ్రైవర్‌ను చితకబాదారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది.

# ఆపరేషన్ ఆకర్ష్..

హైదరాబాద్, తెలంగాణలో మరోసారి ఆపరేషన్ ఆకర్ష్ మొదలు పెట్టింది కాంగ్రెస్. ఈసారి రానున్న GHMC ఎన్నికలను టార్గెట్ చేస్తూ వ్యూహాలు రచిస్తోంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ వాసులు కాంగ్రెస్ పార్టీకి గుండు సున్నా ఇచ్చిన సంగతి తెలిసిందే. హైదరాబాద్ లో బలంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీని బలహీనం చేసేందుకు కాంగ్రెస్ పెద్దలు స్కెచ్ లు వేస్తున్నారు. ఈ క్రమంలోనే కీలక నేతలను, పలువురు కార్పొరేటర్లను కాంగ్రెస్ లో చేర్చుకునేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే కొందరు కార్పొరేటర్లతో కాంగ్రెస్ నేతలు మంతనాలు జరిపి.. చేరికకు కూడా వారు సిద్దమైనట్లు సమాచారం.

ముగ్గురు బీఆర్ఎస్ మాజీ మంత్రులు?..

బహిరంగ సభల్లో, ప్రెస్ మీట్ లలో సీఎం రేవంత్ రెడ్డి ప్రతిసారి బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇప్పటికే 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలనను కారు పార్టీ నుంచి దింపి తమ పార్టీలో కాంగ్రెస్ చేర్చుకున్న విషయం తెలిసిందే. అయితే తాజాగా హైదరాబాద్ లో పట్టు ఉన్న నేతలకు కాంగ్రెస్ వల విసిరినట్లు సమాచారం. ఇందులో మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి ఉన్నారు. ఈ ముగ్గురికి కాంగ్రెస్ లో చేర్చుకోవాలని ఆ పార్టీ నేతలు మంతనాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. వీరి చేరిక వల్ల హైదరాబాద్ జంట నగర్లో గులాబీ పవర్ నుం తగ్గించి హస్తం హవా పెంచుకోవాలని కాంగ్రెస్ పెద్దలు నిర్ణయం తీసుకున్నట్లు గాంధీ భవన్ లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ముగ్గురు మాజీ మంత్రుల్లో ఇద్దరి చేరిక.. మల్లారెడ్డి తలసాని శ్రీనివాస్ యాదవ్ దాదాపు ఖరారైనట్లు సమాచారం. సబితా మాత్రం కొంచెం సందేశంలో ఉన్నారని ప్రచారం జరుగుతోంది. మరి వీరి చేరిక ఎప్పుడు జరుగుతుందో వేచి చూడాలి. ఒకవైపు స్థానిక సంస్థల ఎన్నికలు.. మరోవైపు GHMC ఎన్నికలతో రానున్న రోజుల్లో తెలంగాణ రాజకీయాలు మరింత హీటెక్కనున్నాయి.

కేసులు, అరెస్టుల భయం..?

తెలంగాణ ఎన్నికల్లో ఓటమి చెందిన బీఆర్ఎస్ నేతలకు ఇప్పుడు అరెస్టులు, కేసుల భయం పట్టుకుందని అంటున్నారు రాజకీయ నిపుణులు. అయితే.. కేసులు, అరెస్టుల నుంచి బయటపడేందుకే మల్లారెడ్డి, తలసాని శ్రీనివాస్ కాంగ్రెస్ లో చేరుతున్నట్లు ప్రచారం జోరుగా జరుగుతోంది.

# ఆ రంగంపై కూటమి ప్రభుత్వం తొలి ముద్ర



అమరావతి,నదులను అనుసంధానం చేయడం ద్వారా వ్యవసాయం విస్తీర్ణం పెరుగుతుందని.. శాంతి భద్రతలు అదుపులో ఉంటే పెట్టుబడులు తరలివస్తాయని చంద్రబాబు నమ్మే సిద్ధాంతం. హైదరాబాద్ లాగే అమరావతి, విశాఖ అభివృద్ధి చెందాలంటే అల్లర్లు ఉండకూడదని చంద్రబాబు ఆలోచన. అందుకే పోలీస్ వ్యవస్థను పటిష్టం చేస్తామని చెబుతున్నారు. అటు.. గోదావరి నీటిని కృష్ణాకు తరలించి అక్కడి నుంచి రాయలసీమకు సస్యశ్యామలం చేయాలని చంద్రబాబు ప్లాన్ చేస్తున్నారు.

17-11-2024 ఆదివారం ( తమ్ముడికి కన్నీటి వీడ్కోలు)

సీఎం చంద్రబాబునాయుడి సోదరుడు నారా రామ్మూర్తినాయుడి అంత్యక్రియలు జరిగాయి. ప్రభుత్వం లాంచనాలతో నిర్వహించారు. చంద్రబాబు తన సోదరుడికి కన్నీటి వీడ్కోలు పలికారు. చంద్రబాబు స్వయంగా పాడి మోసారు.

19-11-2024 మంగళవారం ( పారిశ్రామిక రంగంపై తొలి ముద్ర)

చంద్రబాబు సీఎం అయినప్పటి నుంచి పెట్టుబడులను ఆకర్షించడానికి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. దీంతో పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. ప్రభుత్వం కూడా త్వరితగతిన గ్రీన్ సిగ్నల్ ఇస్తోంది. మంగళవారం పెద్ద ఎత్తున రాష్ట్ర పారిశ్రామిక రంగంపై కూటమి ప్రభుత్వం తొలి ముద్ర వేసింది. కూటమి అధికారం చేపట్టిన ఐదు నెలల్లోనే.. పరిశ్రమలు, ఇంధన రంగాలకు సంబంధించి 10 భారీ పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. ఈ పరిశ్రమల ద్వారా రాష్ట్రానికి 85వేల 83 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. 33వేల 966 మందికి ఉపాధి లభించనుంది. రీసెంట్‌గా ప్రకటించిన పారిశ్రామిక పాలసీల ద్వారా కంపెనీలకు ప్రోత్సహకాలు ఇవ్వనుంది ప్రభుత్వం.ఆర్సెలార్ మిత్తల్, జపాన్‌కు చెందిన నిప్పన్ స్టీల్స్ కలిసి అనకాపల్లి జిల్లా బంగారయ్యపేట దగ్గర ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నాయి. దీనికి ప్రతిపాదనకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ రెండు కలిసి 61వేల 780 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయి. వాటి ద్వారా 21 వేల మందికి ఉపాధి లభిస్తుంది. ఆ తర్వాత భారత్ ఫోర్జ్ అనుబంధ సంస్థ కళ్యాణి స్ట్రాటజిక్ సిస్టం లిమిటెడ్.. రక్షణ రంగానికి అవసరమైన ఫిరంగులు, మందుగుండు సామగ్రి తయారీ పరిశ్రమను రాష్ట్రంలో ఏర్పాటు చేస్తుంది. దీనికోసం మొదటి దశలో 14 వందల 30 కోట్లను పెట్టుబడిగా పెట్టనుంది. వాటి ద్వారా 565 మంది ఉపాధి లభిస్తుంది.ఎల్జీ పాలిమర్స్ కూడా పెట్టుబడులకు మరోసారి సిద్ధమైంది. 5వేల కోట్ల రూపాయల పెట్టుబడులు సంస్థ అంగీకరించింది. దీంతో 14వందల 95 మంది ఉపాధి లభించనుంది. ఇలా ఏకంగా 85వేల 83 కోట్ల పెట్టుబడులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

19-11-2024 మంగళవారం ( బనకచర్లకు గోదావరి నీళ్లు)

మంగళవారం శాసనసభలో చంద్రబాబు మరో కీలక ప్రకటన చేశారు. 70 వేల కోట్ల రూపాయలతో గోదావరి- బనకచర్ల ప్రాజెక్టు పూర్తి చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని అన్నారు. ఇదే జరిగితే రాయలసీమ సహా రాష్ట్రమంతా సస్యశ్యామలమవుతుందని చంద్రబాబు ఆలోచన. అప్పుడు రైతుల ఆదాయం మూడింతలు పెరుగుతుందని ఆయన అంచనా వేస్తున్నారు.సీఎం ఆలోచన ప్రకారం పోలవరం కుడి ప్రధాన కాల్వ ద్వారా గోదావరి నీటిని కృష్ణా నదికి తరలిస్తారు. అక్కడి నుంచి వైకుంఠపురం బ్యారేజి ద్వారా బొల్లాపల్లి దగ్గర 150 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో నిర్మించే జలాశయానికి పంపిస్తారు. ఆ తర్వాత ఆ నీటిని ఉమ్మడి కర్నూలు జిల్లాలోని బనకచర్లకు చేరుసస్తారు. అయితే దీనికి 70 వేల కోట్ల రూపాయలు ఖర్చవుతుంది. ప్రభుత్వానికి ఇది తలకు మించిన భారం అవుతుంది కనుక.. దాన్ని ప్రైవేట్, పబ్లిక్ భాగస్వామ్యంతో నిర్మించాలని సీఎం ప్లాన్ చేస్తున్నారు. ప్రైవేటు వాళ్లు ఖర్చు పెడితే.. కేంద్ర, రాష్ట్రాలు కొంత భరిస్తాయి. రాష్ట్రానికే ఇది గేమ్‌ఛేంజర్ అవుతుందని చంద్రబాబు చెప్పారు.

19-11-2024 మంగళవారం (కొత్త ఆలోచనతో రహదారుల నిర్మాణం)

దీంతో పాటు.. రహదారుల నిర్మాణంపై కూడా సీఎం మరో కీలక ప్రకటన చేశారు. ఉమ్మడి గోదావరి జిల్లాల్లో రహదారులన్నీ అవుట్‌సోర్సింగ్ విధానంలో ప్రైవేటుకు ఇవ్వాలని ఆలోచన చేస్తున్నారు. వీజీఎఫ్ విధానంలో కొంత నిధులిస్తామని చెప్పారు. దీంతో.. ప్రధాన మార్గాలన్నీ జాతీయ రహదారుల స్థాయిలో మారుతాయని అన్నారు. ఈ రెండు జిల్లాల్లో ఇది వర్క్ అవుట్ అయితే తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఇదే పద్దతి అనుసరిస్తామని చంద్రబాబు చెప్పారు.

20-11-2024 బుధవారం (150 రోజుల పాలనపై సీఎం)

150 రోజుల పాలనలో ఊహకందని అభివృద్ధి, సంక్షేమం అనే అంశంపై చంద్రబాబు శాసనసభలో బుధవారం మాట్లాడారు. గత ప్రభుత్వం ఏపీ బ్రాండ్ దెబ్బతిందని ఆరోపించారు. ఎన్డీయే ప్రభుత్వం వ్యవస్థల్ని గాడిన పెడుతుందని అన్నారు. కేంద్రం సహకారంతో ఒక్కో ఇటుక పేరుస్తున్నామని చెప్పారు. పెట్టుబడుల రాక మొదలైందని.. ఇప్పటికే 3.78 లక్షల కోట్ల రూపాయలతో 3 లక్షల 73వేల 539 ఉద్యోగాలు కల్పించే పరిశ్రమలు రాష్ట్రానికి వస్తున్నాయని చెప్పారు. సుపరిపాలన జరిగితే మరింత మంది వస్తారని చంద్రబాబు అభిప్రాయం. దీని కోసం శాంతిభద్రతలను కాపాడుకుంటామని అన్నారు.పోలీసు వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నామని సీఎం తెలిపారు. శాసనసభ్యులు కూడా శాంతిభద్రతలను చేతికి తీసుకోవద్దని క్లారిటీ ఇచ్చారు. ఎవరైనా సమాజానికి సవాలుగా తయారైతే తాటతీస్తామని వార్నింగ్ ఇచ్చారు. డిసెంబరు మొదటి వారంలో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ నిర్వహిస్తామని అన్నారు. మద్యం, ఇసుకు పాలసీ, నిబంధనలు ప్రతీ ఒకరు ఫాలో అవ్వాల్సిందేనని చెప్పారు. ఎవరైనా నిబంధలను అతిక్రమిస్తే పీడీ చట్టం కింద కేసులు పెడతామని స్పష్టం చేశారు.దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమం అమలు చేస్తున్నామని చెప్పారు. దేశంలో మరే రాష్ట్రంలోనూ లేని విధంగా 4వేల రూపాయల పింఛన్ ఇస్తున్నామ్నారు చంద్రబాబు. కేంద్రం సాయంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని మరోసారి చెప్పారు. రాజధాని నిర్మాణానికి 15వేల కోట్లు, పోలవరానికి రూ.12,157 కోట్లు కేంద్రం మంజూరుచేసిందాన్నారు. జాతీయ రహదారులు, రైల్వే లైన్లు పెద్ద ఎత్తు నిర్మాణం జరుగుతుందని లెక్కలు చెప్పారు సీఎం. పంచాయతీలకు పెద్ద పీట వేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే 999 కోట్ల రూపాయలు విడుదల చేశామని గుర్తు చేశారు. త్వరలో మరో 11 వందల కోట్లు రాబోతున్నాయని అన్నారు.

20-11-2024 బుధవారం (కేబినెట్ కీలక నిర్ణయాలు)

చంద్రబాబు అధ్యక్షతన బుధవారం మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. పీడీ యాక్ట్ లో కీలకమైన మార్పులు చేస్తూ రూపొందించిన చట్ట సవరణ బిల్లుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. దీని ప్రకారం కొత్తగా 10కి పైగా నేరాల్ని పీడీ యాక్ట్ పరిధిలోకి తీసుకురానుంది. ప్రధానంగా సామాజిక మాధ్యమాల్లో అసభ్య, అభ్యంతరకర పోస్టులు పెట్టినవారిని టార్గెట్ చేస్తూ ఈ మార్పులు చేసింది పర్యాటక, క్రీడా, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు సంబంధించి పలు నిర్ణయాలకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఏపీ టూరిజం పాలసీకి క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పర్యాటక ప్రాజెక్టులకు పరిశ్రమ హోదా కల్పించే ప్రతిపాదనను ఆమోదించింది. దీంతో.. టూరిజంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది. టూరిజం డిపార్ట్‌మెంట్‌లో పెట్టుబడులు పట్టిన వారికి పారిశ్రామిక రాయితీలు లభిస్తాయి.ఆ తర్వాత పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో స్థానిక సంస్థల్లోని చైర్మన్లపై అవిశ్వాసం పెట్టే అంశంలో కీలక మార్పులు చేసింది. అవిశ్వాసం పెట్టే గడువును నాలుగేళ్ల నుంచి రెండేళ్లకి తగ్గించాలని తీసుకున్న నిర్ణయాన్ని మంత్రి మండలి ఆమోదించింది. 2024-25 కొత్త క్రీడా పాలసీ కూడా క్యాబినెట్లో ఆమోదం లభించింది. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయడానికి ఈ మంత్రివర్గ సమావేశంలో కీలక అడుగుపడింది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదించింది.ఇక.. రాష్ట్రంలో 85వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు సంబంధించి ఎస్ఐపీబీ నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రీసెంట్‌గా అమరావతిలోని నిర్మాణాలకు సంబంధించి సాంకేతిక కమిటీ ఓ రిపోర్టు ఇచ్చింది. పాత టెండర్లకు గడువు ముగియడంతో.. కొత్తగా టెండర్లు పిలవడానికి పలు ప్రతిపాదనలు చేసింది. ఈ ప్రతిపాదలకు కూడా కేబినెట్ ఆమోదం లభించింది.

(21-11-2024 గురువారం - ఆల్ఫా వాయిస్ అంతా ఉండాలి) ( కీలక బిల్లులపై చర్చ)

గురువారం శాసనసభలో ప్రమాదకర అసాంఘిక కార్యకలాపాల నిరోధక సవరణ బిల్లు, ఏపీ భూ దురాక్రమణ నిరోధక బిల్లు-2024 లను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ బిల్లులపై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. అన్ని రాష్ట్రాల్లో అధ్యయనం చేశాక యాంటీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ తెచ్చామని అన్నారు.

# వైసీపీ గుండెల్లో మండలి మంటలు.. ఇక మిగిలేది ఎందరు..?

అమరావతి,ఏపీ పాలిటిక్స్‌లో ఎమ్మెల్సీ రాజీనామాలు కాక రేపుతున్నాయి. ఇప్పటికే ఆరుగురు ఎమ్మెల్సీల రాజీనామా చేయగా%ా% తాజాగా మరొకరు రిజైన్ చేయడం హీట్ పెంచుతోంది. అదే దారిలో మరికొందరు ఉన్నారనే ప్రచారం ప్రతిపక్ష వైసీపీని మరింత టెన్షన్ పెడుతోంది. ఇంతకీ.. రాజీనామా చేసిన ఆ ఎమ్మెల్సీలు ఎవరు?.. త్వరలో రిజైన్ చేయబోయే వైసీపీ మండలి సభ్యులు ఎవరు?.. అనేది చర్చనీయాంశంగా మారింది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత పీకల్లోతు కష్టాల్లో ఉన్న వైసీపీకి వరుస షాకులు తగులుతున్నాయి. గత ఎన్నికల పరాభవం నుంచి తేరుకుంటున్న వైసీపీకి ఎమ్మెల్సీల రాజీనామాలు మరింత టెన్షన్ పెడుతున్నాయి. ఇప్పటికే ఆరుగురు వైసీపీ ఎమ్మెల్సీలు రాజీనామా చేయగా.. విజయనగరం జిల్లాకు చెందిన ఇందుకూరి రఘురాజు సభ్యత్వ వ్యవహారం మండలి ఛైర్మన్ దగ్గర పెండింగ్‌లో ఉంది. తాజాగా.. ఏలూరు జిల్లాకు చెందిన జయమంగళ వెంకటరమణ కూడా వైసీపీకి గుడ్ బై చెప్పేశారు. ఎమ్మెల్సీ పదవికి, పార్టీ సభ్యత్వానికి జయమంగళ రాజీనామా చేయడం హాట్‌టాపిక్‌గా మారింది.

ఒక్కొక్కరుగా వైసీపీని వీడుతున్న ఎమ్మెల్సీలు

వాస్తవానికి.. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత వైసీపీకి శాసనమండలిలో మాత్రమే గట్టి పట్టుంది. మండలిలో టీడీపీకి పది మంది ఎమ్మెల్సీలు ఉంటే.. వైసీపీకి 37 మంది ఉన్నారు. దాంతోశాసనసభలో సంఖ్యా బలం లేకున్నా పెద్దల సభలో అయినా పట్టు నిలుపుకుందామన్న భావనలో ఉంది జగన్ పార్టీ. అయితే మారుతున్న రాజకీయాలతో కీలక నేతలు, ఎమ్మెల్సీలు.. ఒక్కొక్కరు వైసీపీని వీడుతుండడం ఆ పార్టీకి కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఎలక్షన్స్ ముందు నలుగురు.. తర్వాత నలుగురు ఎమ్మెల్సీలు వైసీపీ రాజీనామా చేశారు. డొక్కా మాణిక్యవరప్రసాద్, వంశీకృష్ణయాదవ్, సీ.రామచంద్రయ్య ఎన్నికలకు ముందే రాజీనామా చేయగా.. ఎన్నికల తర్వాత.. కర్రి పద్మశ్రీ, కళ్యాణ చక్రవర్తి, పోతుల సునీత, తాజాగా జయమంగళ వెంకటరమణ రిజైన్ చేశారు. దాంతో.. రాజీనామా చేసిన ఎమ్మెల్సీల సంఖ్య ఏడుకు చేరగా.. ఇందుకూరి రఘురాజు సభ్యత్వ పునరుద్ధరణ అంశం హైకోర్టు ఆదేశాలతో మండలి ఛైర్మన్ దగ్గర పెండింగ్‌లో ఉంది.



మరికొందరు ఎమ్మెల్సీలు వైసీపీకి గుడ్ బై చెప్తారా?

మరికొందరు వైసీపీ ఎమ్మెల్సీలు కూడా త్వరలో రాజీనామా చేస్తారనే ప్రచారం మరింత హీట్ పెంచుతోంది. ప్రధానంగా.. పండుల రవీంద్రబాబు, తోట త్రిమూర్తులు, జఖియా ఖానం.. వైసీపీకి గుడ్ బై చెప్పే ఆలోచనలో ఉన్నట్లు టాక్ నడుస్తోంది. అయితే.. రఘురాజుపై అనర్హత వేటుతో వీళ్లందరూ వెయిటింగ్ లిస్టులో ఉన్నట్లు తెలుస్తోంది. గత వైసీపీ ప్రభుత్వంలో అనర్హత వేటుకు గురైన ఇందుకూరి రఘురాజు.. ఎమ్మెల్సీ సభ్యత్వం హైకోర్టు ఆదేశాలతో ప్రస్తుతం శాసనమండలి ఛైర్మన్ దగ్గరకు చేరింది. రేపోమాపో రఘురాజు ఎమ్మెల్సీ సభ్యత్వ పునరుద్ధరణపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. రఘురాజు అనర్హత వేటుపై స్పష్టత వస్తే.. మరికొందరు వైసీపీ ఎమ్మెల్సీలు కూడా రాజీనామా చేస్తారనే టాక్ వైసీపీని మరింత కంగారు పెడుతోంది. ఇలా వచ్చే సెషన్ కు ఇంకెంత మంది మిగులాతారో అంటూ పేర్కొటున్నారు.సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత వైసిపి కోలుకోలేక పోతుంది. 11 మంది ఎమ్మెల్యేలున్న వైసీపీ ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వని కారణంగా ఆ పార్టీ ఎంఎల్ఏలు ఎవ్వరూ శాసనసభకు రావటం లేదు. అయితే శాసనసభలో రాని అవకాశాన్ని శాసనమండలి వేదికగా తమ గళాన్ని వినిపించాలని వైసీపీ భావిస్తుంది. ఈ తరుణంలో ఎమ్మెల్సీలు రాజీనా చేస్తుండటంతో.. శాసనమండలిలో కూడా జగన్ కు చిక్కులు తప్పవన్న చర్చ ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది.

## అరెస్టుకు రంగం సిద్ధం

అమరావతి,ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ అరెస్టుకు రంగం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఫోటోలు మార్ఫింగ్ చేసి ఎక్స్‌లో పోస్ట్ చేసిన కేసులో రాంగోపాల్ వర్మ విచారణ ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ విషయంలో ప్రకాశం జిల్లా మద్దిపాడు పీఎస్‌లో కేసు నమోదైంది. అయితే ఈ కేసులో పోలీసుల విచారణకు వర్మ డుమ్మా కొడుతూ వస్తున్నారు. ఈరోజు విచారణకు హాజరుకావాల్సి ఉండగా.. రాలేనంటూ లాయర్ ద్వారా పోలీసులకు సమాచారం పంపారు. దీంతో రంగంలోకి దిగిన ఒంగోలు పోలీసులు సరాసరి హైదరాబాద్‌లోని ఆర్జీవీ ఇంటికి వెళ్లారు. ఆయన్ని అరెస్ట్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ముందుగా ఈ కేసులో నవంబర్ 19 (మంగళవారం)న విచారణకు హాజరుకావాల్సి ఉండగా.. డుమ్మా కొట్టాడు. సినిమా షూటింగ్‌లో బిజీగా ఉండటం వల్ల విచారణకు రాలేనని ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ బాబుకు వాట్సాప్‌లో రాంగోపాల్ వర్మ మెసేజ్ పెట్టాడు. విచారణకు సహకరిస్తానని, వారం రోజులు గడువు ఇవ్వాలని పోలీసులను కోరాడు. దీంతో పోలీసులు వర్మకు మరోసారి నోటీసులు జారీ చేశారు. సోమవారం విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే, ఈ సారి కూడా డుమ్మా కొట్టడంతో పోలీసులు నేరుగా వర్మ ఇంటికి వెళ్లారు.

# వేములవాడ రాజన్నకు పోటెత్తిన భక్తులు

వేములవాడ, వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. రాజన్న సన్నిధిలో కార్తిక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు బారులు తీరడంతో గర్భాలయంలో ఆర్జిత, అన్న పూజల సేవలను అధికారులు రద్దు చేశారు. స్వామివారి దర్శనానికి 3 గంటలకుపైగా సమయం పడుతున్నది. భద్రాచలంలో గోదావరిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి.. నదిలో కార్తిక దీపాలు వదిలారు. అనంతరం సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. సోమవారం తెల్లవారుజామునే ఆలయాలకు చేరుకున్న భక్తులు.. కార్తిక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. గరళకంఠుడిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కాగా, నవంబర్ 2న ప్రారంభమైన కార్మిక మాత్రం ఈ వారంతో ముగియనుంది. ఈ నేపథ్యంలో కార్మిక మాస చివరి సోమవారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయాలకు తరలివచ్చారు.

# కీలక పదవి?

న్యూఢిల్లీ, దేశవ్యాప్తంగా పులు రాష్ట్రాల్లో తెలుగు ఓటర్లు గణనీయంగా కనిపిస్తారు. ముఖ్యంగా దక్షిణాదిన వివిధ రాష్ట్రాల్లోని పలు సెగ్మెంట్లలో ప్రభావితం చేసే స్థాయిలో ఉన్నారు. అటు చూస్తే తెలుగురాష్ట్రాల్లో విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న పవన్‌కళ్యాణ్‌కి బాషారహితంగా అభిమానులకు కొదవలేదు. ఆ క్రమంలో బీజేపీ జనసేన అధ్యక్షుడ్ని తన ట్రంప్ కార్డుగా మార్చుకుంటుందా? సనాతన ధర్మ సూత్రాలతో దేశవ్యాప్తంగా ఫోకస్ అవుతున్న జనసేనాని ఎన్డీఏ కూటమికి స్టార్ క్యాంపెయిన్ కానున్నారా? మొన్న తెలంగాణ నిన్న ఆంధ్ర ప్రదేశ్‌లో పవర్ చూపించి.. మహారాష్ట్ర ప్రచారంలో సత్తా చాటుకున్న ఏపీ డిప్యూటీ సీఎం నెక్స్ట్ టార్గెట్ ఏంటి?మహారాష్ట్ర ఎన్నికల్లో బిజెపి సారథ్యంలోని మహాయుతి-ఎన్డీఏ కూటమి అఖండ విజయం సాధించింది. ఈ విజయంలో జనసేనాని, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాత్రను తప్పకుండా ఒప్పుకోవాల్సిందే. పవన్ ప్రచారం చేసిన షోలాపూర్, పూణే, లాతూర్, బల్లార్ పూర్, కసబపేట్, డేగులూర్, భోకర్ లాంటి చోట్ల అధిక స్థానంలో బిజెపి కూటమి గెలుపొందింది. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ ప్రచారం చేసిన నియోజకవర్గాల్లో అద్భుతమైన రెస్పాన్స్ లభించింది. ఆయా ప్రాంతాల్లో పవన్ సభలకు ప్రజలు స్వచ్ఛంధంగా పోటెత్తారు. మరాటా గడ్డపై తెలుగు ప్రజల సంఖ్య ఎక్కువగా ఉన్నచోట్ల పవన్ ఇమేజ్ ఏంతో మహా ఫలితాలతో వెల్లడైంది.ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో తన ఇమేజ్‌తో జనసేనకు హండ్రెడ్ పర్సెంట్ స్ట్రైక్ రేట్ సాధించి యావత్తు దేశం దృష్టిని ఆకర్షించిన పవన్ కూటమి విజయంలో కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు తెలుగు రాష్ట్రాలకు అవతల పవన్ చరిష్మా పైఎవరికైనా సందేహాల్లాంటివి ఉంటే అవన్నీ మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలతో తుడిచిపెట్టుకుపోయాయి. ఇప్పుడు పవన్ కళ్యాణ్ మహారాష్ట్ర మొదలుకుని కింద ఉన్న దక్షిణాది రాష్ట్రాలలో బీజేపీకి ప్రధాన ప్రచార అస్త్రంగా మారారు.మహారాష్ట్ర మిషన్ పూర్తి కావడంతో పవన్ చరిష్మా ను వాడకుని దక్షిణాది రాష్ట్రాల్లో విస్తరించేందుకు బిజెపి పెద్దలు రెడీ అవుతున్నట్లు చెప్తున్నారు. వారి కళ్ళ ముందు ఉన్న నెక్స్ట్ బిగ్ మిషన్ “తమిళనాడు” మరో ఏడాదిన్నర లో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. బిజెపీకి, సంఘపరివార్‌కు తమిళనాడు ఎప్పుడూ కొరకని కొయ్యే. అ్కడ రాజకీయమంతా డీఎంకే, అన్నా డీఎంకే ల మధ్యే నడుస్తుంటుంది. అక్కడ బీజేపీ పునాదులు ఏర్పాటు చేసుకోవడానికి కూడా తమిళనాట ప్రజలు అవకాశం ఇవ్వడంలేదు. రాజకీయ దిగ్గజాలు కరుణానిధి, జయలలితల అస్తమయం తరువాత పరిస్థితులు కొంత మారాయి. దాంతో వచ్చే ఎన్నికల్లో బిజెపి తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభావం చూపడానికి శతవిధాల ప్రయత్నిస్తోంది.తమిళనాడు అసెంబ్లీలో 234 సీట్లు ఉన్నాయి. అక్కడ విజయానికి కావలసిన మ్యాజిక్ ఫిగర్ 118. గత ఎన్నికల్లో డీఎంకే పార్టీ సోలోగా 133 సాధించింది. అంత బలంగా ఉన్న డీఎంకేను ఢీ కొట్టడం అంత సామాన్యమైన పని కాదు. ఇలాంటి తరుణంలో కాషాయ నేతలకు కనిపిస్తున్న ఏకైక ఆప్షన్ పవన్ కళ్యాణ్ మాత్రమే అంటున్నారు.పవర్‌స్టార్‌గా పవన్‌ను తమిళులకు ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరంలేదు సనాతన ధర్మం బేస్ చేసుకుని పవన్ చేసిన తమిళ రాజకీయ ప్రసంగాలు, ఉదయనిధి స్టాలిన్ ను టార్గెట్ చేస్తూ ఇచ్చిన స్టేట్మెంట్లు తమిళనాట బాగా వైరల్ అయ్యాయి. అలాగే తమిళనాడులో తెలుగు జనాభా కూడా ఎక్కువే. ఇలాంటి పరిస్థితుల్లో మహారాష్ట్ర ఎన్నికల్లో జనసేనాని హిట్ కొట్టడంతో.. ఆయన్ని స్టార్ క్యాంపెయినర్‌గా తమిళనడులో దించడానికి బీజేపీ రెడీ అవుతున్నారంట.తమిళనాడు తో పాటు దక్షిణాది రాష్ట్రాల్లో బిజెపి పాగా వేసేందుకు పవన్ కళ్యాణ్‌ని సనాతన ధర్మం పేరుతో వినియోగించుకోబోతుందంటున్నారు.. దక్షిణాదిలో ఐదు రాష్ట్రాలు ఉండగా ఒక ఏపీలో మాత్రమే బిజెపి కూటమి అధికారంలో ఉంది.. మహారాష్ట్రలో సాధించిన విజయంతో మిగిలిన చోట్ల పాగా వేసేందుకు పవన్ కళ్యాణ్ అనే ఆయుధాన్ని వినియోగించబోతోందంట.. మొత్తమ్మీద పవన్‌కళ్యాణ్ నేషనల్ లీడర్‌గా ఫోకస్ అవుతుండటంతో జనసైనికులు సంబరాలు చేసుకుంటున్నారు.

## ప్రపంచ వ్యాప్తంగా దీక్షా దివస్

హైదరాబాద్, ప్రపంచ వ్యాప్తంగా దీక్షా దివస్ నిర్వహిస్తామని ఎన్నారై కో ఆర్డినేటర్ మహేష్ బిగాల అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 29 నవంబర్, 2009న కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే అన్నారు. తెలంగాణ ఉద్యమ గతిని దీక్షా దివస్ మార్చేసింది. తెలంగాణ సమాజం యావత్తు కేసీఆర్ వెంట నిలవడంతో..కేంద్రం

# ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన 5,431 మందికి లీగల్ నోటీసులు



వరంగల్,వరంగల్ నగరంలో నిత్యం ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిని గుర్తించి వారికి లీగల్ నోటీసులు అందజేసే పనిలో పడ్డారు ట్రాఫిక్ పోలీసులు. పోలీసులు తమ వాహనంపై పదికి పైగా చలాన్లు పెండింగ్‌లో ఉన్న వాహన యజమానుల డేటాను సేకరించారు , వారిలో ఇప్పటివరకు 5,431 మందికి లీగల్ నోటీసులు పంపారు. నగర పోలీసులు తరచూ తనిఖీలు నిర్వహించి అక్రమార్కులకు జరిమానాలు విధించడం ద్వారా ఈ పద్ధతిని అరికట్టేందుకు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ప్రస్తుత సంవత్సరంలో ట్రాఫిక్ పోలీసులు 1115 మందిపై చార్జిషీట్లు దాఖలు చేసి కోర్టులో హాజరుపరిచి జరిమానాలు వసూలు చేశారు. నగరంలో అక్రమాలకు పాల్పడిన 71,782 వాహనాలు రోడ్లపై తిరుగుతున్నాయని పోలీసులు గుర్తించి, వాటిని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తొలుత మూడు చలాన్లు దాటిన వాహనదారులపై చార్జిషీట్లు దాఖలు చేసి కోర్టులో హాజరుపరిచారు. చలాన్లు చెల్లించకుండా తప్పించుకున్న వాహనదారులను స్పెషల్ డ్రైవ్‌లో పట్టుకుని వారి వాహనాలను సీజ్ చేశారు. గతంలో రెండుసార్లు చలాన్లపై భారీ రాయితీ ఇచ్చినా చాలా మంది వినియోగించలేదు. ప్రస్తుతం 150 పెండింగ్‌లో ఉన్న చలాన్ వాహనాలు నగర రోడ్లపై తిరుగుతున్నాయని ట్రాఫిక్ అధికారులు తెలిపారు. జరిమానా విధించిన మూడు రోజుల్లోనే ఇ-చలాన్‌లు స్వయంచాలకంగా కోర్టుకు రిఫర్ చేయబడతాయని, ఉల్లంఘించిన వారిపై ప్రత్యక్ష చర్యలు తీసుకునే అధికార పరిధి పోలీసులకు లేకుండా పోతుందని పోలీసు అధికారులు వెల్లడించారు . పర్యవసానంగా, చలాన్లతో సంబంధం ఉన్న భయ భావం ప్రజల్లో తగ్గిపోయింది.ట్రాఫిక్ పోలీసులు అత్యధిక సంఖ్యలో ఉల్లంఘనలకు పాల్పడుతున్న వాహనాలను గుర్తించారు, చాలా వాహనాలు తక్కువ ప్రభావంతో ఏడాది పొడవునా నిబంధనలను పదేపదే ఉల్లంఘిస్తున్నాయని సూచిస్తున్నాయి. "ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించినందుకు వాహనాలపై చలాన్‌లు నిరంతరం జారీ చేయబడతాయి , మొత్తం పెరుగుతూనే ఉంటుంది. వాహన యజమాని దానిని విక్రయించడానికి ప్రయత్నించే వరకు ప్రభావితం కాదు, ఎందుకంటే అమ్మకం సమయంలో %ూ% ద్వారా నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ అందించబడుతుంది , ఆ తర్వాత మాత్రమే పెండింగ్ చెల్లింపులను పరిష్కరించాలి, "అని ఒక అధికారి తెలిపారు. ఈ ఏడాది చివరి వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, పెండింగ్‌లో ఉన్న చలాన్లన్నీ చెల్లించేలా చూడాలని ట్రాఫిక్ పోలీసులు నిర్ణయించారు.

# ఎయిర్‌పోర్టుల ఏర్పాటుకు ముమ్మర ఏర్పాట్లు



హైదరాబాద్,తెలంగాణలో కొత్తగా మరో నాలుగు ఎయిర్‌పోర్టులు అందుబాటులోకి రానున్నాయి. వరంగల్‌లోని మామునూరు, భద్రాద్రి కొత్తగూడెం, రామగుండం, ఆదిలాబాద్‌లలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటుకు సీఎం రేవంత్ సర్కారు రెడీ అయ్యింది. ఇక కేంద్రంలో పౌర విమానయాన శాఖ మంత్రిగా తెలుగు వ్యక్తి రామ్మోహన్‌నాయుడు ఉండడంతో అనుమతుల విషయంలోనూ సానుకూల స్పందన వచ్చే ఛాన్స్ ఉంది. అయితే హైదరాబాద్ తర్వాత తెలంగాణలోనే అతిపెద్ద నగరమైన వరంగల్‌లో ఉన్న మామునూరులో తొలుత ఎయిర్‌పోర్టు అందుబాటులోకి రానుంది. తొలి విడతలో మామునూరు ఎయిర్‌పోర్టును చిన్న విమానాల రాకపోకలకు అనుగుణంగా సిద్ధం చేస్తారు. వరంగల్ మహానగరం మాస్టర్ ప్లాన్ తయారీకి ఇప్పటికే ఆమోదం లభించింది. మాస్టర్ ప్లాన్ అమలుతో పాటు మామునూరు ఎయిర్‌పోర్టు అభివృద్ధి ప్రక్రియను 2025 డిసెంబరుకల్లా పూర్తి చేయాలని తెలంగాణ సర్కారు టార్గెట్‌గా పెట్టుకుంది. ఆ తర్వాత 2027 సంవత్సరం నాటికి రెండో దశలో పెద్ద విమానాలు, కార్గో విమానాల ఆపరేషన్‌కు వీలుగా మామునూరు ఎయిర్ పోర్టును డెవలప్ చేస్తారు. వాస్తవానికి నిజాం నవాబు పాలనా కాలంలో మామునూరులో ఎయిర్ పోర్టు ఉండేది. దీనికి ఇప్పటికే 696.14 ఎకరాల భూమి ఉంది. ఎయిర్ పోర్టు కోసం అదనంగా మరో 253 ఎకరాలను సేకరించేందుకు తెలంగాణ సర్కారు రూ.205 కోట్లను ఇటీవలే విడుదల చేసింది. రాబోయే నాలుగేళ్లలో భద్రాద్రి కొత్తగూడెం, రామగుండం, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులు కూడా అందుబాటులోకి వచ్చే ఛాన్స్ ఉంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎయిర్ పోర్టు ఏర్పాటు కోసం మూడు మండలాల పరిధిలో దాదాపు వెయ్యి ఎకరాల్లో భూసేకరణపై ఓ అంచనాకు వచ్చారు. రామగుండం పట్టణం సమీపంలో ఉన్న బసంత్‌నగర్‌లో గతంలోనే ఎయిర్‌పోర్టు ఉండేది. బీకే బిర్లా తమ సిమెంట్ పరిశ్రమ సమావేశాలకు రావడానికి దీన్ని అప్పట్లో ఏర్పాటు చేసుకున్నారు. ప్రస్తుతం ఇదే ప్రాంతంలో కొత్తది ఏర్పాటు చేయాలని తెలంగాణ సర్కారు యోచిస్తోంది. ఆదిలాబాద్‌లో ఎయిర్ పోర్టు ఏర్పాటుకు దాదాపు 1,592 ఎకరాల్లో భూమి రెడీగా ఉందని తెలుస్తోంది. అయితే ఈ మూడు ప్రాంతాల్లో విమానాశ్రయాల ఏర్పాటుకు ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) నుంచి అనుమతులను పొందాల్సి ఉంది.

# రాజీనామా ప్రచారంలో నిజం లేదు



ముంబై,మహారాష్ట్రలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ ఘోర ఓటమి చవిచూడడంతో..దీనికి బాధ్యతగా మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఆ పార్టీ సీనియర్ నేత నానా పటోలే రాజీనామా చేసారని ఉదయం నుండి పెద్ద ఎత్తున ప్రచారం జరిగిన సంగతి తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల్లో మహావికాస్ అఘాడీ ఘోర పరాజయం నేపథ్యంలో.. ఆయన తన పదవికి రాజీనామా చేసారని, మహారాష్ట్ర ఎన్నికల్లో అధికారం ఖాయమని భావించిన మహావికాస్ అఘాడీ కూటమికి ఊహించనంత గట్టిదెబ్బ తగలడం, కాంగ్రెస్ , శివసేన ఉద్ధవ్ వర్గం, ఎన్సీపీ శరద్ పవార్ కూటమి 46స్థానాలకే పరిమితం కావడం, 101స్థానాల్లో పోటీ చేసిన కాంగ్రెస్ 16 సీట్లలో మాత్రమే గెలవడంతో నానా పటోలే రాజీనామా చేసారని ప్రచారం జరిగింది. ఈ ప్రచారాన్ని పటోలే ఖండించారు. రాజీనామా చేసినట్టు జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని , తాను రాజీనామా చేయలేదని మహా వికాస్ అఘాడీ చెక్కుచెదరకుండా ఉంటుందని తేల్చి చెప్పారు. మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడిగా నానా పటోలే 2021లో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలోనే ఈ ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో.. నానా పటోలే నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ.. మొత్తం 48 లోక్‌సభ సీట్లకు గానూ 17 స్థానాల్లో పోటీ చేసింది. అందులో 13 స్థానాలను గెలుచుకుని అద్భుతమైన ప్రదర్శన చేసింది. దీంతో మహా వికాస్ ఆఘాడీ కూటమి ఈసారి ఎలాగైనా మహారాష్ట్రలో అధికారాన్ని చేజిక్కించుకుంటుందని అంతా భావించినా.. అది జరగలేదు. కనీసం ఎగ్జిట్ పోల్స్ సంస్థలు చెప్పిన అంచనాలను కూడా అందుకోవడంలో మహా వికాస్ ఆఘాడీ కూటమి విఫలం అయ్యింది. ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో సకోలి నియోజకవర్గం నుంచి పోటీ చేసిన నానా పటోలే కేవలం 208 ఓట్ల తేడాతో గెలుపొందారు.

# మహారాష్ట్ర ఓటమితో అలిగిన టీఎంసీ..



ముంబై:మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. దీని ప్రభావం ఇప్పుడు భారత కూటమిపై కూడా కనిపిస్తోంది. ఇప్పుడు రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేతగా తన పాత్రను కోల్పోవడం ప్రారంభించారా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.పశ్చిమ బెంగాల్ అధికార తృణమూల్ కాంగ్రెస్ నేతల తాజా డిమాండ్‌తో ఈ ప్రశ్నకు మరింత బలం చేకూరింది. కూటమిలో కాంగ్రెస్ వెనక్కి తగ్గాలని, ప్రతిపక్ష కూటమికి మమతా బెనర్జీ నాయకత్వం వహించాలని టీఎంసీ నుంచి నాలుగుసార్లు లోక్‌సభ ఎంపీగా ఎన్నికైన కళ్యాణ్ బెనర్జీ డిమాండ్ చేశారు. కళ్యాణ్ బెనర్జీ ఈ డిమాండ్‌కు పార్టీలోని ఇతర సీనియర్ నాయకులు కూడా మద్దతు ఇచ్చారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు ముందు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఈరోజు విపక్షాల సమావేశానికి పిలుపునిచ్చినా.. టీఎంసీకి చెందిన వారు ఎవరూ హాజరు కాలేదంటే ఆయన డిమాండ్ తీవ్రతను అంచనా వేయవచ్చు.

ఆమే కరెక్ట్ పర్సన్..?

మహారాష్ట్ర ఎన్నికల పరాజయానికి కాంగ్రెస్సే కారణమని కళ్యాణ్ బెనర్జీ విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీకి, బీజేపీకి సవాలు విసిరేందుకు బలమైన నాయకత్వం అవసరమని ఆయన చెప్పారు. మమతా బెనర్జీ.. మంచి నాయకత్వ లక్షణం, అట్టడుగు సంబంధాలు కలిగి ఉన్నారన్నారు. ఇది ప్రతిపక్ష కూటమికి మమతా కరెక్ట్ పర్సన్ అని చెప్పుకొచ్చారు. ఇటీవలి ఎన్నికల్లో.. కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు తమ వైఫల్యాన్ని అంగీకరించాలని, వ్యక్తిగత ఆశయాల కంటే ప్రతిపక్షాల ఐక్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. వారు తమ అహాన్ని విడిచిపెట్టి, మమతా బెనర్జీని ఇండియా బ్లాక్ నాయకురాలిగా అంగీకరించాలని పునరుద్ఘాటించారు.

ప్రతిపక్ష పార్టీల జూనియర్ భాగస్వామి కాంగ్రెస్!

కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్‌తో పాటు, ఈ ప్రతిపక్ష భారత కూటమిలో సమాజ్‌వాదీ పార్టీ, జార?ండ్ ముక్తి మోర్చా, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ, ఆర్‌జేడీ, శివసేన(ఉద్ధవ్ ఠాక్రే), ఎన్సీపీ (శరద్ పవార్), డీఎంకే వంటి పార్టీలు ఉన్నాయి. ఇందులో జార?ండ్ ఎన్నికల్లో జేఎంఎం, జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్, తమిళనాడులో డీఎంకే అద్భుత ప్రదర్శన కనబరిచాయి. అయితే వారి గెలుపులో కాంగ్రెస్ పాత్ర అంతంతమాత్రమే. జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వంలో కాంగ్రెస్‌కు మంత్రి పదవి కూడా లభించలేదు. కాగా, జార?ండ్‌లో కేబినెట్ పదవికి సంబంధించి పార్టీ ఇప్పుడు చర్చలు జరుపుతోంది. అయితే, ఇక్కడ కూడా ఆ పార్టీకి పెద్దగా పోర్ట్‌ఫోలియో వస్తుందన్న ఆశ కనిపించడం లేదు.

మహారాష్ట్ర-జార?ండ్ ఫలితాలు కాంగ్రెస్‌పై ప్రశ్నలు..

వాస్తవానికి, మహారాష్ట్ర ఎన్నికలలో కాంగ్రెస్ తన అధ్వాన్నమైన ప్రదర్శనతో ఘోర ఓటమిని చవిచూసింది. జార?ండ్‌లో అధికార జేఎంఎంకి జూనియర్ భాగస్వామిగా నిలిచింది. మరోవైపు ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో బీజేపీని ఓడించి విజయం సాధించడంతో పశ్చిమ బెంగాల్‌లో టీఎంసీ ఆధిక్యతను బలపరిచింది. కాంగ్రెస్.. ఇండియా బ్లాక్‌లో అతిపెద్ద పార్టీగా, కూటమికి నాయకత్వం వహించే పార్టీలా కనిపిస్తుంది. అయినప్పటికీ ప్రతిపక్ష కూటమి పగ్గాలను మమతా బెనర్జీ చేపట్టాలని టీఎంసీ వాదించింది. అటువంటి పరిస్థితిలో, రాబోయే రోజుల్లో మమతా బెనర్జీకి భారత కూటమి కమాండ్‌ను అప్పగించాలనే డిమాండ్‌తో టీఎంసీ ముందుకు సాగుతుందా లేదా రాహుల్ గాంధీ నాయకత్వాన్ని ఇతర సభ్య పార్టీలు ఇష్టపడతాయా? అనే ప్రశ్నలకు సమాధానం రావాల్సి ఉంది. ప్రస్తుత పార్లమెంటు శీతాకాల సమావేశాల్లోనే ఈ ప్రశ్నకు సమాధానం దొరికే అవకాశం ఉంది.

# రేవంత్ ధైర్యం.. చంద్రబాబుకు లేదు!



హైదరాబాద్,గురువును మించిన శిష్యుడు అని పలు విధాలుగా తనను తాను నిరూపించుకుంటున్నారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డి రాజకీయ జీవితం ఎక్కడ ప్రారంభం అయినప్పటికీ.. ఆయన వెలుగులోకి వచ్చింది మాత్రం.. తెలుగుదేశంలో ఉన్న రోజుల్లోనే.చంద్రబాబును ఆయన ఇప్పటికీ తన రాజకీయ ఆరాధ్యుడిగానే భావిస్తుంటారు. అలాంటి శిష్యుడు తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రదర్శిస్తున్న దూకుడు, వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్న వైనం ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడులో కనిపించడం లేదు.తాజాగా పరిస్థితుల్ని గమనిస్తే.. అదానీ అనే పారిశ్రామిక వేత్త పేరే అవినీతికి లంచాలకు పర్యాయపదంగా దేశమంతటా ప్రతిధ్వనిస్తున్నవేళ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఓ తీవ్రమైన నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి ఇటీవల అదానీ గ్రూపు ప్రకటించిన వంద కోట్ల రూపాయల విరాళాన్ని తిరస్కరిస్తున్నట్టుగా ఆయన ప్రకటించారు. ఇలాంటి తెగువను ప్రదర్శించడం అనేది చంద్రబాబుకు ఇప్పట్లో సాధ్యమయ్యేలా లేదు.అదానీ సంస్థ రాష్ట్రాల్లో పెట్టుబడులు పెట్టడమే సాధారణంగా జరుగుతూ ఉంటుంది. పెట్టుబడులకోసం రకరకాల ప్రాజెక్టులను ప్రతిపాదించడం, ప్రభుత్వం నుంచి రాయితీలను పొందడం, భూములను పొందడం వ్యాపారాలు మొదలుపెట్టడం సహజంగా జరిగే పని. ఏ వ్యాపారాల వెనుక లంచాలు పనిచేస్తాయో, ఏ వ్యాపారాలు నిజంగా రాష్ట్ర ప్రయోజనాలకు ఉపకరిస్తాయో ఇదమిత్థంగా తేల్చిచెప్పడం కష్టం. లోగుట్టు బయటపడేదాకా అన్నీ గొప్ప ప్రాజెక్టులే అనుకోవాలి.ఇలాంటి నేపథ్యంలో తెలంగాణలో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ సర్కారు ఏర్పడిన తర్వాత తలపెట్టిన స్కిల్ యూనివర్సిటీకి అదానీ ఏకంగా తమ ఫౌండేషన్ తరఫున వంద కోట్ల రూపాయల విరాళం ప్రకటించారు. ఇటీవల మన దేశంలో అయిదు రాష్ట్రాలు సెకితో విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలు చేసుకోవడానికి 2100 కోట్ల రూపాయల లంచాలు ముట్టజెప్పినట్టు అమెరికాలో కేసులు నమోదు కావడం పెద్ద సంచలనం.ఆ తరువాత తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ..అదానీ నుంచి విరాళం తప్ప..ఆయన కంపెనీలకు ఒక్క గుంట భూమి కూడా తమ ప్రభుత్వం ఇవ్వలేదని స్పష్టం చేశారు. అయితే తా జాగా.. తమ ప్రభుత్వానికి అదానీ మరక ఏ కొంచెమూ అంటకూడదనే ఉద్దేశంతో ఆ విరాళాన్ని కూడా తిరస్కరించారు రేవంత్ రెడ్డి.అయితే ఇంత దూకుడు గా రాష్ట్రంమీద అదానీ ముద్ర లేకుండా చేయగల ధైర్యం చంద్రబాబుకు లేకుండా పోతోంది. ఒకవైపు జగన్ కుదుర్చుకున్న ఒప్పందాలు రాష్ట్రానికి భారం అంటూనే వాటిని రద్దు చేసుకోవడానికి ఆయన సాహసించడం లేదు. ఇంకా..అదానీ స ంస్థతో పెట్టించే పెట్టుబడులను ఘనంగా చాటుకుంటున్నారు. అదానీ అంటేనే అవినీతికి పర్యాయపదంగా మారిన వైనం చంద్రబాబు గుర్తించలేకపోతున్నట్టుగా ఉంది.

**శివసేన శాసనసభా పక్ష నేతగా ఆదిత్య ఠాక్రే**

ముంబై, మహారాష్ట్ర మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన (యూబీటీ) శాసనసభా పక్ష నేతగా ఆయన కుమారుడు ఆదిత్య ఠాక్రేను ఎన్నుకున్నారు. అసెంబ్లీలో ఆ పార్టీ గ్రూప్ నేతతోపాటు పార్టీ చీఫ్ విప్ పదవులను భర్తీ చేశారు. సోమవారం ముంబైలో శివసేన (యూబీటీ) శాసన సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆ పార్టీ శాసనసభా పక్ష నేతగా ఆదిత్య ఠాక్రేను ఎన్నుకున్నారు. ఆ రాష్ట్ర అసెంబ్లీలో పార్టీ గ్రూప్ లీడర్‌గా మాజీ మంత్రి భాస్కర్ జాదవ్, పార్టీ చీఫ్ విప్‌గా సునీల్ ప్రభు ఎన్నికయ్యారు. శివసేన (యూబీటీ) శాసనసభ్యుల సమావేశం తర్వాత ఆ పార్టీ సీనియర్ నేత అంబాదాస్ దన్వే ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు. కాగా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో వర్లీ నియోజకవర్గం నుంచి ఆదిత్య ఠాక్రే పోటీ చేశారు. ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనకు చెందిన మిలింద్ దేవరాపై 8,801 ఓట్ల తేడాతో విజయం

# ఉద్ధవ్ రాజకీయ జీవితంలో మాయని మచ్చ!



మహారాష్ట్ర,మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఎన్నో రాజకీయ ఆవిష్కరణలకు వేదికగా నిలిచాయి. ముఖ్యంగా శివసేన మీద హక్కు ఎవరిది అనే ప్రశ్నకు మహారాష్ట్ర ప్రజలు స్పష్టమైన తీర్పునిచ్చారు. ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన దుమ్మురేపింది. అటు ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన మాత్రం పూర్తిగా చతికిలపడింది. నిజానికి గతంలో షిండేను ట్రయిటర్‌గా పిలి చింది ఉద్ధవ్ వర్గం. ఆయన్ను పార్టీ ద్రోహిగా అభివర్ణించింది. అయనే ప్రజలు మాత్రం షిండే వైపే నిలబడ్డారు. దీనికి కొన్ని కారణాలను వివరిస్తున్నారు విశ్లేషకులు. ముఖ్యంగా ఆయన సీఎంగా ఉన్నప్పుడు లడ్కీ బహిన్ యోజన లాంటి పథకాలను ప్రవేశపెట్టారు. ఈ ఒక్క స్కీమ్ ద్వారా 2 కోట్లకు మందికిపైగా మహిళలకు ప్రతినెల రూ. 1,500 నగదు అందింది. ఇక కొన్ని కుటుంబాలకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చారు. వృద్ధుల కోసం ఉచిత పుణ్యక్షేత్ర యాత్రలను ప్రారంభించారు. సామాజికంగా వెనుకబడిన మహిళలకు ఉచిత విద్యను అందించే పథకాలను తీసుకొచ్చారు. ఇలాంటి సంక్షేమ పథకాలతో, షిండే తనను ప్రజల నాయకుడుగా, అసలైన శివసేన పార్టీకి లీడర్‌గా పేరును నిలబెట్టుకున్నారు.

సిద్ధాంతాలకు విరుద్ధంగా షిండే ప్రచారం:

అయితే శివసేనను రెండుగా చీల్చింది కూడా షిండేనే! ఆయన రెబల్‌గా మారి ఉద్ధవ్ ఠాక్రేపై 2022 జూన్‌లో తిరుగుబాటు చేశారు. ఆ తర్వాత బీజేపీ మద్దతుతో సీఎంగా ప్రమాణస్వీకారం చేశారు. నాడు ఏక్‌నాథ్ షిండేకు ఏకంగా 39 మంది శివసేన ఎమ్మెల్యేలు మద్దతుగా నిలిచారు. అంతకముందు మహారాష్ట్రకు సీఎంగా ఉద్ధవ్ ఠాక్రే ఉన్నారు. ఇక ఈ ఘటనల తర్వాత శివసేన రెండు ముక్కలైంది. పార్టీల సింబల్ విషయంలోనూ తన్నుకుంది. ఆ తర్వాత పార్టీ సింబల్ కూడా షిండే వర్గానికే దక్కింది. ఇలా శివసేన రెండు వర్గాలుగా విడిపోయి 2024 మహారాష్ట్ర అసెంబ్లీ బరిలో దూకాయి. ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన-కాంగ్రెస్‌తో పాటు శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి మద్దతు ఇచ్చి ఎన్నికల పోటిలో నిలిచింది. అయితే కాంగ్రెస్, %చీజూ%తో జట్టు కట్టడం శివసేన కోర్ సిద్ధాంతాలకు విరుద్ధంగా ఉందని షిండే బాగా ప్రచారం చేశారు. 1966లో బాల్ ఠాక్రే స్థాపించిన శివసేన హిందుత్వ ఐడియాలజీను బలంగా నమ్ముతుంది. అయితే ఉద్ధవ్ మాత్రం సెక్యూలర్ పార్టీగా ముద్రపడ్డ NCP, కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోవడాన్ని షిండే వర్గం తప్పుబట్టింది. ఇలా ఉద్ధవ్, షిండే ఇద్దరూ కూడా బాల్ ఠాక్రేని సెంట్రిక్‌గా చేస్తూ ప్రచారం చేశారు. అయితే ప్రజలు మాత్రం రియల్ శివసేనగా షిండే వర్గాన్నే నమ్మినట్టుగా ఫలితాలు చూస్తే అర్థమవుతోంది.ఇక ఈ ఎన్నికల ఫలితాలు మరో కీలక అంశానికి వేదికగా నిలిచాయి. ఎన్సీపీ నేత శరద్ పవార్ వర్గానికి ఈ ఎన్నికల్లో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పవార్ వర్గం తక్కువ స్థానాలతోనే సరిపెట్టుకుంది. అటు %చీజూ%లో మరో వర్గమైన అజిత్‌పవార్ టీమ్ సత్తా చాటింది. రాజకీయాల్లో ఇక యాక్టివ్‌గా ఉండబోనన్న సంకేతాలను ఈ మధ్యే ఇచ్చారు శరద్ పవార్ . ఈ ఎన్నికల ఫలితాలు చూస్తుంటే..పవార్ ను ఇక ఇంట్లోనే కూర్చోమని మహారాష్ట్ర ప్రజలు సంకేతాలు ఇచ్చినట్టుగా కనిపిస్తోంది.

# వచ్చే నెలలో నింగిలోకి రెండు రాకెట్లు



బెంగళూరు :భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో వరుస విజయాలతో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. వచ్చే నెల ఇస్రో రెండు రాకెట్ ప్రయోగాలను చేపట్టనుంది. డిసెంబర్ 4న పీఎస్ఎల్వీ సీ59, డిసెంబర్ 24న పీఎస్ఎల్వీ సీ60 రాకెట్లను ప్రయోగించడానికి సిద్ధమవుతోంది.శ్రీహరికోట షార్ లోని ప్రయోగ వేదికకు సంబంధించిన మొబైల్ సర్వీస్ టవర్ లో పీఎస్ఎల్వీ సీ59 రాకెట్ అనుసంధానం పనులు జరుగుతున్నాయి. పీఎస్ఎల్వీ ఇంటిగ్రేషన్ బిల్డింగ్ లో పీఎస్ఎల్వీ సీ60 అనుసంధానం పనులు కొనసాగుతున్నాయి.పీఎస్ఎల్వీ సీ59 రాకెట్ ద్వారా యూరోపియన్ స్పేస్ ఏజెన్సీకి చెందిన ప్రోభా-3 అనే ఉపగ్రహంతో పాటు మరో నాలుగు చిన్నతరహా ఉపగ్రహాలను వాణిజ్యపరంగా ప్రయోగించనున్నారు. డిసెంబర్ 24న జరిగే పీఎస్ఎల్వీ సీ60 ద్వారా రిశాట్-1బీ అనే ఉపగ్రహంతో పాటు మరో నాలుగు వాణిజ్యపరమైన ఉపగ్రహాలను ప్రయోగించబోతున్నారు.

# అండమాన్ తీరంలో భారీగా డ్రగ్స్ పట్టివేత

న్యూఢిల్లీ, అండమాన్ తీరంలో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. ఫిషింగ్ బోట్ నుంచి దాదాపు 5 టన్నుల డ్రగ్స్‌ను ఇండియన్ కోస్ట్ గార్డ్ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. కోస్ట్‌గార్డ్ చరిత్రలోనే ఇంత భారీ మొత్తంలో మాదక ద్రవ్యాలు పట్టుకోవడం ఇదే తొలిసారి అని రక్షణ అధికారులు తెలిపారు. 'అండమాన్ తీరంలో ఇండియన్ కోస్ట్ గార్డ్ సిబ్బంది భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకుంది. సుమారు 5 టన్నుల డ్రగ్స్‌ను పట్టుకుంది. ఇండియన్ కోస్ట్ గార్డ్ చరిత్రలోనే ఇంత భారీ మొత్తంలో మాదకద్రవ్యాలు పట్టుకోవడం ఇదే తొలిసారి' అని డిఫెన్స్ అధికారి ఒకరు తెలిపారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com